Tel Tel - 20684

మన

ప్రజా అక్షరం

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...

TELUGU DAILY NEWS PAPER

తెలుగు దినపత్రిక

సంపుటి : 3 సంచిక : 215

గురువారం అక్టోబర్ 08 2026 - పేజీలు - 8

PUBLISHED FROM HYDERABAD RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, VIJAYAVADA, VISHAKAPATNAM, TIRUPATHI





తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

- చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరువ
- 19,892 మెగావాట్లకు చేరిన డిమాండ్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్ 7 : తెలంగాణలో విద్యుత్ డిమాండ్ చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరినట్లు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాదాపు 20 వేల మెగావాట్లకు చేరువైన డిమాండ్ ఉన్నప్పటికీ.. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి మిగతా2లో...

పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- సమన్వయంతో సమర్థవంతంగా చేపట్టాలి
- ఇన్వెస్ట్ తెలంగాణ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం



హైదరాబాద్,అక్టోబర్ 7 : రాష్ట్రంలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించడం, పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడం, తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇన్వెస్ట్ తెలంగాణ గవర్నింగ్ కౌన్సిల్ తొలి సమావేశం బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధ్యక్షతన జరిగిన మిగతా2లో...

రెపో రేటు 5.50 శాతానికి

పెంపు

● 25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ ● ఆగస్టులో ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరిక ● ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో నిర్ణయం ● ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం!! ● 'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చు ● ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి ● ఒకేసారి కలిన చర్యలు తీసుకోవడం తప్పదు ● ఎస్‌బీఐ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్



న్యూఢిల్లీ: అక్టోబర్ 7 : వడ్డీ రేట్ల పెరుగుదలతో రుణాలు తీసుకున్న వారిపై అదనపు ఆర్థిక భారం పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో కుటుంబ బడ్జెట్లు ఒత్తిడికి గురవుతున్న సమయంలో మిగతా2లో...



పోరాటం ఆపేది లేదు

బీజేపీని దేశ ప్రజలు క్షమించరు..
మోదీ, అమిత్ షా నిరంకుశత్వం
ప్రజాస్వామ్యయుత ఆందోళనకు అడ్డు
సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో వైదొలగాలి
ప్రధాని మోదీ రాజీనామా చేయించాలి
ఢిల్లీ పోలీసులపై సీఎం రేవంత్ ఆగ్రహం

న్యూఢిల్లీ: అక్టోబర్ 7 : దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇండియా కూటమి ముఖ్య నాయకులను ఢిల్లీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బారాఖంబ పోలీస్ స్టేషన్‌లో ఉన్న

మిగతా2లో...

నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది

- కోట్లాది మంది విశ్వాసమే నా అతిపెద్ద బలం
- దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి
- విఘ్నహర్త ఆశీస్సులతో దేశం ప్రగతిపథంలో సాగాలి
- 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ: అక్టోబర్ 7 : సీఎం, పీఎంగా 25 ఏళ్ల అధికార ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ తన రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తన జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి సంఘటన తనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పించాయని తెలిపారు. సాధించిన ప్రతి విజయం తనను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే

మిగతా2లో...

తెలంగాణలో కరువు మండలాలు ప్రకటించాలి

రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి: రైతు సంఘాల డిమాండ్



టెన్షన్.. టెన్షన్

ఢిల్లీలో ఉద్రిక్తంగా మారిన ఇండియా బ్లాక్ మార్చ్

ఎంపీలు, మహిళా కార్యకర్తల అరెస్టు.. పలువురికి గాయాలు



న్యూఢిల్లీ: అక్టోబర్ 7 : ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు చేపట్టిన మార్చ్ బుధవారం ఉద్రిక్తంగా మారింది. ఢిల్లీలోని జనపథ్ నుంచి జంతర్‌మంతర్ వైపు వెళ్తున్న ఎంపీలు, కార్యకర్తలను అశోక్ రోడ్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఎంపీలు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ప్రియాంక గాంధీ నేతృత్వంలో పలువురు మహిళా ఎంపీలు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. నిరసనకారులను పోలీసులు అదుపులోకి

మిగతా2లో...



ఏసీబీకి కోర్టులో చుక్కెదురు.. కేటీఆర్ పాస్‌పోర్టు జప్తు మెమో వాపస్

- కారణాలు వివరించి నిబంధనల ప్రకారం పిటిషన్ వేయాలని ఏసీబీకి ఆదేశం

హైదరాబాద్,అక్టోబర్ 7 : ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏసీబీ అధికారులకు నాంపల్లి ప్రత్యేక కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మిగతా2లో...

యువత నైపుణ్యమే తెలంగాణకు బలం

- ప్రపంచ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



హైదరాబాద్,అక్టోబర్ 7 : తెలంగాణకు ఉన్న అతిపెద్ద బలం యువతలోని నైపుణ్యం, ప్రతిభ, ప్రపంచ స్థాయి పోటీతత్వమేనని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ ప్రతిభ కారణంగానే హైదరాబాద్ సాంకేతిక, ఆవిష్కరణ, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు (జీసీసీ) దేశంలోనే ప్రముఖ గమ్యస్థానంగా

మిగతా2లో...

2లో

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

పోరాటం ఆపేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీని కలిసేందుకు వెళ్లిన తనను కూడా పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని ఆరోపించారు. ఓటు హక్కును హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తే దేశ ప్రజలు బీజేపీని ఏమాత్రం క్షమించరని ఘాటుగా హెచ్చరించారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది కాదని, యావత్ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసమని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. అక్రమ నిర్బంధాలు, పోలీసుల దౌర్జన్యాలతో కాంగ్రెస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని, లాఠీలు, అరెస్టులతో పోరాటాలను ఆపడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.ఓట్ల తొలగింపు వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరు అత్యంత వివాదాస్పదంగా మారిందని, నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో విఫలమైన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర పాలకుల్లో పెరిగిపోతున్న అసహనానికి ఈ అక్రమ అరెస్టులే నిదర్శనమని, ప్రజల హక్కులను కాపాడే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు రాహుల్‌గాంధీకి మద్దతుగా దీక్ష చేపడతానన్న కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి తెలిపారు. బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తున్నారన్న జగ్గారెడ్డి రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ ఎన్ని రోజులు పోరాటం చేస్తే అన్ని రోజులు దీక్ష చేపడతాని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

అంతరాయం లేకుండా కొనసాగించామని చెప్పారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే గణనీయంగా పెరిగిందన్నారు. కర్ణాటకలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లలోపే ఉండగా.. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 13 వేల మెగావాట్లుగా ఉందని తెలిపారు. ఈ రాష్ట్రాల కంటే తెలంగాణలో విద్యుత్ వినియోగ డిమాండ్ ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ.. వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో కీలకపాత్ర పోషించిన విద్యుత్ సంస్థల సిబ్బందిని భట్టి విక్రమార్క అభినందించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో డిమాండ్ ఉన్నప్పటికీ సరఫరాను కొనసాగించగలిగామని తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ రంగంపై కొందరు నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర విద్యుత్ సంస్థలను పబ్లిక్‌గా లిస్ట్ చేయడం లేదా వాటిని ప్రభుత్వ రంగం నుంచి తప్పించే ప్రతిపాదన కూడా లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మరింత బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నెహ్రూ అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రస్తావించిన భట్టి.. మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో పాటు బలమైన ప్రభుత్వ రంగ సంస్థలు కాంగ్రెస్ విధానంలో కీలక భాగమని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేస్తూనే రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టం చేస్తామని తెలిపారు.

పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడం, పారిశ్రామికవేత్తలకు వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు, అవసరమైన ప్రభుత్వ సహకారం అందించడం తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు.తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు, ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన సంస్థలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. పెట్టుబడుల ప్రతిపాదనలను వేగంగా పరిశీలించి, వివిధ శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత కాలవ్యవధిలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో అగ్రగామిగా నిలిపేందుకు ఇన్వెస్ట్ తెలంగాణ కీలక వేదికగా పనిచేయాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, శశాంక, అనుదీప్, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ, ఎండీ, అజిత్ రెడ్డి, నిఖిల్ చక్రవర్తి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

యువత నైపుణ్యమే తెలంగాణకు బలం

(మొదటి పేజీ తరువాయి)

ఎదుగుతోందని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లో బుధవారం నాడు జరిగిన డిఇ షా షా ఇండియా 30వ వార్షికోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్‌లో డీఈ షా మూడు దశాబ్దాల ప్రస్థానం నగరంపై, తెలంగాణలోని ప్రతిభావంతులైన మానవ వనరులపై ఆ సంస్థకు ఉన్న దీర్ఘకాలిక విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా డిఇ షా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్లు ఎడ్డీ ఫిష్‌మన్, అనూప్ ప్రసాద్, నీల్ కాట్జ్‌కు మంత్రి అభినందనలు తెలిపారు. సంస్థ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్లు చైతన్య గొర్రెపాటి, లక్ష్మీ ప్రసాద్ కోనేటితో పాటు సంస్థలోని మొత్తం బృందానికి శుభాకాంక్షలు చెప్పారు. హైదరాబాద్ సామర్థ్యాన్ని తొలినాళ్లలోనే గుర్తించిన ప్రపంచస్థాయి ఆర్థిక, సాంకేతిక సంస్థల్లో డిఇ షా ఒకటని శ్రీధర్‌బాబు అన్నారు. 1996లో హైదరాబాద్‌లో తొలి భారత కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. “సుమారు 20 మందితో ప్రారంభమైన డిఇ షా ఇండియా ప్రస్థానం ఇవ్వాళ హైదరాబాద్, బెంగళూరు, గురుగ్రామ్‌లలో 2,000 మందికి పైగా ఉద్యోగులతో విస్తరించింది. సాంకేతికత, ఆర్థిక పరిశోధన, ఫైనాన్షియల్ ఆపరేషన్స్, కార్పొరేట్ విభాగాల్లోని సంస్థ బృందాలు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నాయి” అని మంత్రి తెలిపారు. మూడు దశాబ్దాలుగా డీఈ షా సాధించిన వృద్ధి హైదరాబాద్ ఎదుగుదలతో ముడిపడి ఉందన్నారు. నగరం ఇప్పుడు ప్రపంచస్థాయి సాంకేతిక, ఆర్థిక సేవల సంస్థలకు కేంద్రంగా మారిందని చెప్పారు. “హైదరాబాద్ గత మూడు దశాబ్దాల్లో ఎంతో మారింది. సాంకేతికత, ఆవిష్కరణలు, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు దేశంలోనే ప్రముఖ కేంద్రంగా ఎదిగింది. యువతలోని నైపుణ్యం, ప్రతిభే మన ప్రధాన బలం” అని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ సంస్థలు కేవలం తమ కార్యకలాపాలను నిర్వహించే ప్రదేశంగా కాకుండా.. కొత్త ఆవిష్కరణలు, అత్యున్నత విలువ కలిగిన కార్యకలాపాలు, భవిష్యత్ సాంకేతికతల అభివృద్ధికి తెలంగాణను కేంద్రంగా ఎంచుకునేలా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. “ప్రపంచ సంస్థలు ఇక్కడ విస్తరించాలి. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి. అత్యున్నత నైపుణ్యంతో కూడిన ఉద్యోగాలను సృష్టించాలి. ఇందుకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోంది” అని చెప్పారు. డిఇ షా నియోపొలిస్‌లో ఏర్పాటు చేస్తున్న కొత్త కార్యాలయాన్ని మంత్రి స్వాగతించారు. హైదరాబాద్‌పై సంస్థకు ఉన్న దీర్ఘకాలిక నమ్మకానికి ఇది మరో నిదర్శనమన్నారు. “నియోపొలిస్‌లో డిఇ షా ఏర్పాటు చేస్తున్న కొత్త కార్యాలయం కేవలం మరో కార్యాలయం కాదు. హైదరాబాద్ భవిష్యత్తుపై, తెలంగాణ వృద్ధి ప్రయాణంపై ఆ సంస్థకు ఉన్న విశ్వాసానికి ఇది బలమైన సంకేతం” అని శ్రీధర్‌బాబు అన్నారు. కొత్త కార్యాలయం ద్వారా హైదరాబాద్‌లో డీఈ షా కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. “ఈ విస్తరణను తెలంగాణ స్వాగతిస్తోంది. రానున్న రోజుల్లో డీఈ షా రాష్ట్రంలో మరింతగా విస్తరిస్తుందని ఆశిస్తున్నాం” అని మంత్రి చెప్పారు. ప్రపంచస్థాయి సంస్థల విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. “డిఇ షా నాయకత్వానికి నేను హామీ ఇస్తున్నాను. మీ వృద్ధి, విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది. మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార నిర్వహణలో సౌలభ్యం, ఆవిష్కరణలకు మరింత ప్రాధాన్యం ఇస్తాం” అని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ సాంకేతిక, ఆర్థిక సేవల సంస్థలకు తెలంగాణను మరింత ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఢిల్లీలో భవనం కూలి విషాదం

- ముగ్గురు మృతి.. 8 మందికి గాయాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : దేశ రాజధాని ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో బుధవారం భారీ భవనం కూలిన ఘటన విషాదం నింపింది. బహుళ అంతస్తుల భవనం కుప్పకూలడంతో ముగ్గురు మృతి చెందగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు. మృతుల్లో ఒక చిన్నారి ఉన్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.సీమాపురిలోని మత్స్య మార్కెట్ సమీపంలో మధ్యాహ్నం సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న ఢిల్లీ అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, పౌర రక్షణ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను తొలగిస్తూ మరికొందరు లోపల చిక్కుకున్నారా అనే కోణంలో గాలింపు కొనసాగించారు.ప్రమాదం కారణంగా సీమాపురి గోల్‌చక్కర్, డీఎల్‌ఎఫ్ భోపురా, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సహాయక, అంబులెన్స్ వాహనాలు వేగంగా ఘటనాస్థలికి చేరుకునేందుకు మార్గాలను ఖాళీగా ఉంచాలని పోలీసులు ప్రజలకు సూచించారు. భవనం కూలడానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.కాగా, ఘటనలో గాయపడిన వారిలో చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. శిథిలాల తొలగింపు, గాలింపు చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో మృతులు, క్షతగాత్రుల సంఖ్యపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఏసీబీకి కోర్టులో చుక్కెదురు.. కేటీఆర్ పాస్‌పోర్టు జప్తు మెమో వాపస్

(మొదటి పేజీ తరువాయి)

ఇతర నిందితుల పాస్‌పోర్టులను జప్తు చేయాలని కోరుతూ ఏసీబీ అధికారులు దాఖలు చేసిన మెమోను కోర్టు బుధవారం వెనక్కి పంపింది. పాస్‌పోర్టులను ఎందుకు జప్తు చేయాల్సి ఉందో స్పష్టమైన కారణాలు వివరించాలని, సంబంధిత నిబంధనల ప్రకారం పిటిషన్ దాఖలు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్‌తో పాటు ఇతర నిందితుల పాస్‌పోర్టులను జప్తు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును కోరింది. దీనిపై నిందితుల తరఫు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేశారు. కేటీఆర్‌తోపాటు ఇతర నిందితులు ప్రతి వాయిదాకు కోర్టుకు హాజరవుతున్నారని, దర్యాప్తుకు కూడా సహకరిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న కోర్టు ఏసీబీ దాఖలు చేసిన మెమోను తిరిగి పంపింది.కాగా, పాస్‌పోర్ట్ జప్తునకు కోర్టు ఆదేశాలు ఇచ్చినట్లు ప్రచారం చేయడం సరికాదని కేటీఆర్ తరఫు న్యాయవాది గతంలో స్పష్టం చేశారు. ఏసీబీ కేవలం పాస్‌పోర్టు సమర్పణకు సంబంధించి కోర్టులో మెమో దాఖలు చేసిందని, పాస్‌పోర్టు జప్తు కాలేదని తెలిపారు.

రెపో రేటు 5.50 శాతానికి పెంపు

(మొదటి పేజీ తరువాయి)

రుణాలపై వడ్డీ భారం మరింత పెరిగితే మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు తీసుకున్నవారికి నెలవారీ ఈఎంఐలు పెరిగే ప్రమాదం ఉంది.ద్రవ్యోల్బణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారతీయ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకోనుంది. ద్రవ్యోల్బ ణాన్ని అదుపులో ఉంచేందుకు వడ్డీ రేట్లను పెంచితే బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే ఖర్చు పెరుగుతుంది. ఇప్పటికే రుణాలు కొనసాగుతున్న వారికి కూడా వడ్డీ రేట్ల మార్పుల ప్రభావం పడే అవకాశం ఉంది. దీంతో కుటుంబ ఆదాయంలో ఎక్కువ భాగం రుణ చెల్లింపులకే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.గృహ రుణాలు తీసుకున్న వారిపై ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వడ్డీ రేట్లు పెరిగితే బ్యాంకులు ఈఎంఐలను పెంచడం లేదా రుణ కాలపరిమితిని పొడిగించడం వంటి చర్యలు చేపట్టవచ్చు. ఈఎంఐ పెరిగితే నెలవారీ ఖర్చులు పెరుగుతాయి. కాలపరిమితి పెరిగితే మొత్తం రుణంపై చెల్లించాల్సిన వడ్డీ మరింత పెరిగే అవకాశం ఉంటుంది.వ్యాపార రంగం పైనా అధిక వడ్డీ రేట్ల ప్రభావం పడుతుంది. పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలు పెట్టుబడులు, విస్తరణ కోసం బ్యాంకు రుణాలపై ఆధారపడుతుంటాయి. రుణ వ్యయం పెరిగితే కొత్త పెట్టుబడులపై నిర్ణయాలను వాయిదా వేసే పరిస్థితి ఏర్పడవచ్చు. చిన్న, మధ్య తరహా సంస్థలకు ఇది మరింత భారంగా మారే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.మరోవైపు ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తే వడ్డీ రేట్లపై ఒత్తిడి తగ్గే అవకాశం ఉంటుంది. ఆహార ధరలు, ముడిచమురు ధరలు, వర్షపాతం, దేశీయ ఆర్థిక పరిస్థితులతో పాటు అంతర్జాతీయ పరిణామాలను రిజర్వ్ బ్యాంక్ పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకోనుంది. వడ్డీ రేట్ల విషయంలో ఆర్‌బీఐ తీసుకునే నిర్ణయం రుణగ్రహీతలు, బ్యాంకులు, వ్యాపార రంగంపై గణనీయమైన ప్రభావం చూపనుంది.ఇప్పటికే రుణాలు ఉన్నవారు తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఖర్చులను నియంత్రించుకోవడంతో పాటు రుణ చెల్లింపులపై ముందస్తు ప్రణాళిక చేసుకోవాల్సిన అవసరం ఉంది. వడ్డీ రేట్ల మార్పులు కొనసాగుతున్న నేపథ్యంలో కొత్తగా రుణాలు తీసుకునే వారు కూడా ఈఎంఐ, వడ్డీ భారం, రుణ కాలపరిమితిని సమగ్రంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది

(మొదటి పేజీ తరువాయి)

నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది” అని అన్నారు.బాధ్యతలను ఒక లక్ష్యంగా మార్చుకున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కార్యాచరణే తన మతమని, భగవద్గీత బోధించిన ‘కర్మణ్యే వాధికారస్తే’ మార్గంలోనే నడుస్తున్నానని చెప్పారు. తాను ఎప్పుడూ కీర్తి ప్రతిష్టల గురించి పట్టించుకోలేదని, కేవలం దేశం కోసం పని చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాతికేళ్ల పాటు ప్రభుత్వం అధినేతగా కొనసాగుతానని తాను అసలు ఊహించలేదని, తన కెరీర్ ఇలా సాగుతుందని అసలు ఊహించలేదు అన్నారు. “దేశం నాకు చాలా ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉంటుంది. భారత్‌లోని ప్రతి పౌరుడికీ నాపై అత్యంత హక్కు ఉందని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను” అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ, “నేను దేశప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 7 అక్టోబర్ 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ ఘట్టం వస్తుందని అనుకోలేదు. ఈరోజు ప్రభుత్వ అధినేతగా నిరంతరం సేవ చేస్తూ నేను 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాను. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదాల ఫలితం. బీజేపీ, ఎన్డీఏ, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్న రాజకీయ సహచరులందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను దేశ ప్రజల పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను” అన్నారు.

టెన్షన్.. టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకునే క్రమంలో తోపులాట చోటుచేసుకుంది. పలువురు ఎంపీలు, కార్యకర్తలను అరెస్టు చేసి వేర్వేరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ ఘటనల్లో పలువురికి గాయాలు కాగా, కొందరి దుస్తులు చిరిగిపోయాయి. అరెస్టయిన ఎంపీలు పోలీస్‌స్టేషన్లలోనూ తమ నిరసన కొనసాగించారు.బారాఖంబా పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి సతీశన్‌లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ కాంగ్రెస్ నేతలు భారీగా చేరుకుని ఆందోళన చేపట్టారు. సుమారు రెండు గంటల అనంతరం రాహుల్‌గాంధీతో పాటు ఇండియా బ్లాక్ ఎంపీలను పోలీసులు విడుదల చేశారు.నిరసనల నేపథ్యంలో ఢిల్లీలోని కీలక ప్రాంతాల్లో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. జంతర్‌మంతర్ పరిసరాల్లో ఆంక్షలు విధించడంతో పాటు పలు ప్రధాన మార్గాలను మూసివేశారు. దీంతో నగరంలో ట్రాఫిక్ తీవ్రంగా ప్రభావితమైంది. ఢిల్లీ పోలీసులతో పాటు సీఆర్‌పీఎఫ్, ఆర్ఎఎఫ్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ బలగాలను మోహరించారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌ను ప్రతిపక్ష నేతలు పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ ఆందోళన కొనసాగుతుందని కాంగ్రెస్, ఇతర ఇండియా బ్లాక్ నేతలు స్పష్టం చేశారు.

తెలంగాణలో కరువు మండలాలు ప్రకటించాలి

- రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి: రైతు సంఘాల డిమాండ్

హైదరాబాద్,అక్టోబర్ 7 : రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణలోని 325 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో కరువు పరిస్థితులపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.వ్యవసాయ విశ్లేషకులు దొంతి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట విరామం ప్రకటించాల్సిన స్థాయిలో కరువు పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. తక్కువ వర్షపాతం కారణంగా వరి సాగు తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి లభ్యతపై శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో వర్షాభావ పరిస్థితులపై సమగ్ర సర్వే చేపట్టాలని కోరారు.రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రుతుపవనాల కాలం ముగిసినా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయని తెలిపారు. బోరుబావులు, రిజర్వాయర్లలో నీటిమట్టాలు తగ్గిపోతున్నాయని, రబీలో పరిస్థితులు మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో తక్షణమే కరువు సర్వే నిర్వహించి మిగిలిన పంటలను కాపాడేందుకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.కరువు నష్టపరిహారంగా వరికి ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిర్చి పంటలకు రూ.50 వేలు, కూరగాయలు, ఇతర పంటలకు రూ.20 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజా అక్షరం న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

పంటలను కాపాడేందుకు 24 గంటల విద్యుత్ ఇవ్వాలి.

- దౌల్తాబాద్‌లో శివాజీ చౌరస్తాలో అన్నదాతల ధర్నా.. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు.





దౌల్తాబాద్ అక్టోబర్ 7(ప్రజా అక్షరం)

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ దౌల్తాబాద్ మండల కేంద్రంలో రైతులు రోడ్డెక్కారు. బుధవారం శివాజీ చౌరస్తాలో రైతులు ధర్నా నిర్వహించి విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా కాకపోవడంతో పంటలకు సకాలంలో నీరందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ కోతలు విధిస్తుండటంతో బోర్లపై ఆధారపడి సాగు చేస్తున్న పంటలకు నీరు అందడం లేదని తెలిపారు. కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, విద్యుత్ కోసం రాత్రివేళల్లో సైతం పొలాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందని వాపోయారు. ఇప్పటికే పంటల సాగు కోసం పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టామని, విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోతే పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరారు. వ్యవసాయానికి 24 గంటలపాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు 'సీఎం డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు.రైతులు శివాజీ చౌరస్తాలో రోడ్డుపై ధర్నా చేపట్టడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతుల ఆందోళనతో కొద్దిసేపు దౌల్తాబాద్ ప్రధాన రహదారిపై ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కూలీల ఆటో బోల్తా.. ఇద్దరికి గాయాలు



దౌల్తాబాద్.అక్టోబర్ 7 (ప్రజా అక్షరం)

పెయింటింగ్ పనుల కోసం కూలీలను తీసుకెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడిన ఘటన దౌల్తాబాద్ మండలం లింగరాజ్‌పల్లి శివారులో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు కూలీలు గాయ పడ్డారు. సూరంపల్లి గ్రామంలో పెయింటింగ్ పనుల నిమిత్తం కూలీలతో ఆటో వెళ్తుండగా లింగ రాజ్‌పల్లి శివారులోకి రాగానే అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో తూప్రాన్ మండల కేం ద్రానికి చెందిన ఎల్లం కుడి భుజానికి తీవ్ర గాయమైంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన జితేందర్ కుడికాలి మడమకు గాయమైందని తెలిసింది.సమాచారం అందుకున్న 108 అత్యవసర సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు 108 సిబ్బంది ఈఎంటీ భాను, పైలట్ నర్సింలు.

యోగ ధ్యాన మందిరానికి మౌలిక వసతులు కల్పించాలని వినతి:





చిట్యాల, అక్టోబర్ 7 (ప్రజా అక్షరం ప్రతినిధి):

ఋషి సంస్కృతి యోగ సేవా కేంద్రంలోని నిత్య సాధన యోగ ధ్యాన సదుపాయాలు కల్పించాలని కోరుతూ నిత్య యోగ ధ్యాన సాధకులు చిట్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్, మున్సిపల్ కమిషనర్ ఉప్పల గురులింగం కు వినతిపత్రాలు అందజేశారు. నిత్య సాధన యోగ ధ్యాన మందిరం కమిటీ అధ్యక్షుడు మాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాధకులు ఈ వినతిపత్రాలను అందజేశారు. యోగ కేంద్రం వరకు సీసీ రోడ్డు నిర్మించాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి లైట్లు అమర్చాలని, యోగ కేంద్రం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని వారు కోరారు. ప్రస్తుతం యోగ సాధకుల సంఖ్యకు అనుగుణంగా హాల్ సరిపోక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, భవనాన్ని విస్తరించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్ మాట్లాడుతూ నిత్య యోగ సాధకుల మౌలిక సదుపాయాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సీసీ రోడ్డు, ప్రహరీ గోడ, విద్యుత్ స్తంభాలు, భవన విస్తరణకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా, సుమారు ఆరు నెలల్లో పనులు పూర్తయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బూరుగు కృష్ణయ్య, ముఖ్య సలహాదారులు నారబోయిన శ్రీనివాస్, కంచర్ల ఈశ్వరయ్య, నీల సత్యనారాయణ, కమిటీ ఉపాధ్యక్షులు పొస్నం లక్ష్మయ్య, గాదె ఎల్లేష్, కార్యదర్శులు దాడి అరుణ, కోనేటి సాయిరాం, సభ్యులు చోల్లెటి రవీంద్రనాథ్, కుకుడాల లక్ష్మి, పాలాద్రి రమేష్, పోలా సరోజ, మాస స్వరూప, కాచం శాంతి ప్రియ, సిలివేరు శేఖర్, మందాడి మధుసూదన్ రెడ్డి, కంది మోహన్ రెడ్డి, మారగోని రమేష్, పులగం శ్రీనివాస్ రెడ్డి, చికిలమెట్ల అశోక్, పాల రమేష్, దాసరి బిక్షం పాల్గొన్నారు..

కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి

రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్



హైదరాబాద్,ప్రజా అక్షరం అక్టోబర్ 7 హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది.

వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని సంఘం పేర్కొంది. కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి, పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగిన పరిహారం అందించాలని కోరింది.కరువు పరిస్థితుల నేపథ్యంలో ఎకరాకు రూ.30 వేల పంట నష్టపరిహారం, ప్రతి కుటుంబానికి అదనంగా 50 రోజుల ఉపాధి హామీ పని కల్పించాలని సంఘం డిమాండ్ చేసింది. అలాగే తాగునీరు, పశువుల మేత వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరింది.రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, కరువు నివారణ చర్యలను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కోరారు.

నర్వలో 'ఆర్ఎంపీ'ల రాజ్యం.. ప్రతి క్లినిక్‌కూ ఒక 'షాపు' భాగోతం!

- **అర్హత లేని వైద్యంతో రోగుల ప్రాణాలతో చెలగాటం**
- **నిబంధనలకు పాతరేస్తూ యథేచ్ఛగా మెడికల్ షాపుల నిర్వహణ**
- **ఆరోగ్య శాఖ నిమ్మకు నీరెత్తినట్లున్న వైనం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ లోపంపై సర్వత్రా విమర్శలు!**

నర్వ: అక్టోబర్ 7(ప్రజా అక్షరం న్యూస్)

మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అర్హత లేని ఆర్ఎంపీ (=వీ)ల వైద్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితం కావాల్సిన కొందరు ఆర్ఎంపీలు.. ఏకంగా ఇన్-పేషెంట్ బెడ్లు వేసి కార్పొరేట్ తరహాలో క్లినిక్‌లు నడుపుతుండడం గమనార్హం. సమస్య ఇక్కడితో ఆగలేదు; నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ఫార్మసిస్ట్ లేకుండా ఎలాంటి మందుల విక్రయాలు జరపకూడదనే చట్టాన్ని గాలికొదిలేస్తూ, మండలంలో ప్రతి ఆర్ఎంపీ క్లినిక్‌కు అనుబంధంగా ఒక అక్రమ మెడికల్ షాపు వెలిసింది. ఈ దందా బహిరంగంగా సాగుతున్నా సంబంధిత ఆరోగ్య శాఖ, డ్రగ్ కంట్రోల్ అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీగా మామూళ్ల పంపిణీ జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

నిబంధనలు 'నిల్'.. వ్యాపారం 'ఫుల్':

నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స చేసి పెద్ద ఆసుపత్రులకు రెఫర్ చేయాలి. ఎలాంటి హై-డోస్ యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ ప్రిస్క్రైబ్ చేయకూడదు. కానీ నర్వ మండలంలో కొందరు ఆర్ఎంపీలు తామే నిపుణులైన డాక్టర్లుగా చలామణి అవుతున్నారు. రోగులకు ఏ జబ్బు వచ్చినా తామే సొంతంగా క్లినిక్ వెనుక రూములో మెడికల్ షాపులు ఏర్పాటు చేసి, ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు, ఇంజక్షన్లు, సెలైన్ సీసాలు ఎక్కించేస్తున్నారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా, కనీస నిబంధనలు పాటించకుండా కాలం చెల్లిన (జుఇజూఅతీవఎ) మందులను సైతం విక్రయిస్తూ సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

కమిషన్ల మాయాజాలం.. ల్యాబ్‌లతో కుమ్మక్కు:

గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి వేలాది రూపాయలు గుంజుతున్నారనే విమర్శలు ఉన్నాయి. చిన్నపాటి జ్వరానికి కూడా అనవసరమైన పరీక్షలు రాస్తూ స్థానిక ప్రైవేట్ ల్యాబ్‌లతో కుమ్మక్కై కమిషన్లు దండుకుంటున్నారు. పరిస్థితి విషమిస్తే చేతులెత్తేసి పట్టణాల్లోని ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతూ అక్కడ కూడా భారీగా కమీషన్లు తీసుకుంటున్నట్లు సమాచారం.

స్పందించని డ్రగ్ ఇన్‌స్పెక్టర్, వైద్యాధికారులు:

మండలంలో ఇంత బహిరంగంగా అక్రమ క్లినిక్‌లు, లైసెన్స్ లేని మెడికల్ షాపులు నడుస్తున్నా జిల్లావైద్యాధికారులు (ణవీఎూ), డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కంటితుడుపు చర్యలు కూడా చేపట్టకపోవడంపై మహిళా సంఘాలు, మేధావులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే గ్రామీణ ప్రజల ఆరోగ్యం తీవ్ర ముప్పులో పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక నిఘా ఉంచి, నర్వ మండలంలో అక్రమంగా కొనసాగుతున్న ఆర్ఎంపీ క్లినిక్‌లపై, వాటికి తోడుగా ఉన్న మెడికల్ షాపులపై తక్షణమే దాడులు నిర్వహించి సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు డ్రైవర్లు తప్పక పాటించాల్సిందే: ఎస్పీ శరత్ చంద్ర పవర్:



చిట్యాల అక్టోబర్ 7 (ప్రజా అక్షరం ప్రతినిధి): అతివేగం, నిద్రమత్తు, మద్యం సేవించి డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఐపీఎస్ హెచ్చరించారు. డ్రైవర్లు డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటిస్తూ సురక్షిత దూరం, వేగ నియంత్రణతో వాహనాలు నడపాలని సూచించారు. అరైవ్--అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా పోలీస్ శాఖ, సర్వేజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిట్యాల మండలం వెలిమినేడు వద్ద ఎన్‌హెచ్--65పై భారీ వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, చూపు లోపాలు ఉన్న వారికి వైద్యుల సూచన మేరకు ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డ్రైవర్ల కంటి చూపు, ఆరోగ్యం రోడ్డు భద్రతలో అత్యంత కీలకమన్నారు. గతేడాది జిల్లాలో రోడ్డు ప్రమాదాల్లో సుమారు 350 మంది మృతి చెందారని, ఈ ఏడాది ఇప్పటివరకు హెల్మెట్ ధరించకపోవడంతో 32 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కే. శివరాం రెడ్డి, ఎస్‌బీ సీఐ నాగరాజు, ఎస్ఐలు వెంకట్‌రెడ్డి, విష్ణు, రిటైర్డ్ సీఐ అంజయ్య, సర్పంచ్ బొంత చంద్రారెడ్డి, సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధి ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ప్రదీప్, పోలీస్, వైద్య సిబ్బంది, లారీ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు పాల్గొన్నారు

చిట్యాల 1వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక:



చిట్యాల, అక్టోబర్ 7 (ప్రజా అక్షరం ప్రతినిధి):

చిట్యాల మున్సిపాలిటీ లోని ఒకటో వార్డు శివనేని గూడెం కౌన్సిలర్ నాగిళ్ల సుధాకర్ అలియాస్ కావేరి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం సూచన మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణ కేంద్రంలోని లక్ష్మి గార్డెన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె తన అనుచరులు, అభిమానులు, బంధువులతో కలిసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాస్, మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ లు ఈ మేరకు కౌన్సిలర్ నాగిళ్ల సుధాకర్ ఇతరులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్లో చేరుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఉచిత బస్సు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా గ్రామాలలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన మౌలిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రం మూడేళ్లలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు. అనంతరం పార్టీలో చేరిన కౌన్సిలర్ నాగిళ్ల సుధాకర్ మాట్లాడుతూ శివనేని గూడెంలో ఎన్నో రోజులుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న డంపింగ్ యార్డ్ సమస్య, అలాగే ఐడియల్ కంపెనీ వల్ల కలిగే ఇబ్బందులను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం సూచన మేరకు తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. ప్రజలు తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించినందుకుగాను తన బాధ్యతగా వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరించే ఉద్దేశంతో తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, పట్టణ అధ్యక్షుడు ఎద్దులపురి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్, దేశపాక లత రాజేష్, జెరిపోతుల సత్యనారాయణ, గాలి యాదమ్మ, జిల్లా నాయకుడు పాటి నర్సిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బెల్లి సత్తయ్య, ఎస్కే షబానా, ఎస్కే ఇమ్రాన్, నాయకులు పాటి మాధవరెడ్డి, ఎస్ కే ఇబ్రహీం , సిలివేరు శేఖర్, దాసరి నరసింహ తదితరులు పాల్గొన్నారు..

నూతన పెన్షన్ దరఖాస్తులను పరిశీలించిన డిఆర్డిఓ



తుర్కపల్లి ,అక్టోబర్ 7 (ప్రజా అక్షరం న్యూస్)

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో నూతన పెన్షన్ దరఖాస్తులను డిఆర్డిఓ నాగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ దరఖాస్తులను గెజిటెడ్ అధికారులు పరిశీలించిన అసంతరం సూపర్ చెక్ లో భాగంగా బుధవారం పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు బులి వీరన్న నాయక్ ,ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు, పెన్షన్ దారులు పాల్గొన్నారు

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

చిట్యాల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జయరపు శివ:



చిట్యాల అక్టోబర్ 7 (ప్రజా అక్షరం ప్రతినిధి):

చిట్యాల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిట్యాల పట్టణానికి చెందిన జయారపు శివ ఎన్నికైనట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత బుధవారం ప్రకటించారు. ఈ సం దర్భంగా జయరపు శివ మాట్లాడుతూ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తన నియామ కానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు పున్న కైలేష్ నేత,నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేము ల వీరేశం కు మరియు చిట్యాల మండల అధ్యక్షు లు జడల చిన్న మల్లయ్య పట్టణ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు...

మల్లేశంపల్లి అభివృద్ధికి ఎంపీ రఘునందన్‌రావు ప్రత్యేక చొరవ

- డ్రైనేజీలు, సీసీ రోడ్లకు రూ.10 లక్షలు.. రీడింగ్ రూమ్, పంచాయతీకి మరో రూ.10 లక్షలు.
- బోరు మంజూరు చేసి తాగునీటి సమస్యకు పరిష్కారం.. మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ కృతజ్ఞతలు.



దౌల్తాబాద్ అక్టోబర్ 7(ప్రజా అక్షరం) దౌల్తాబాద్ మండలంలోని మల్లేశంపల్లి గ్రామ అభివృద్ధికి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు ప్రత్యేక చొరవ చూపుతున్నారని గ్రామ మాజీ సర్పంచ్, బీజేపీ సీనియర్ నాయకుడు దార సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంతో పాటు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపడుతున్నందుకు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.మల్లేశంపల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచేందుకు, అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు దార సత్యనారాయణ తెలిపారు. దీంతో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గడంతో పాటు గ్రామంలోని అంతర్గత రహదారులు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా రీడింగ్ రూమ్ ఏర్పాటుకు, గ్రామపంచాయతీకి మరో రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు.అలాగే గ్రామంలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని బోరు వేయించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులకు ప్రాధాన్యత ఇస్తూ ఎంపీ రఘునందన్‌రావు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేయడం వల్ల గ్రామంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు.మల్లేశంపల్లి గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసి మౌలిక వసతులను మరింతగా అభివృద్ధి చేయాలని ఎంపీని కోరుతున్నట్లు దార సత్యనారాయణ తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లినప్పుడు సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులకు సహకరిస్తున్నందుకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నిజాయితీని చాటుకున్న సీపీఐ జిల్లా నాయకుడు అశోక్

దొరికిన ఫోన్ చేర్యాల పోలీసులకు అందజేత



చేర్యాల అక్టోబర్ 7(ప్రజా అక్షరం): మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఓ గుర్తు తెలియని మొబైల్ ఫోన్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కు బుధవారం దొరికింది. అట్టి మొబైల్ ఫోన్ ను వెంటనే చేర్యాల పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చి ఏఎస్ఐ సదాశివ రావు కు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. మానవత్వంతో నిజాయితీ చాటుకున్న అశోక్ ను చేర్యాల పోలీసులు అభినందించారు. ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి వివరాలను ఆరా తీయగా వేచరేణి గ్రామానికి చెందిన చామంతుల సుధాకర్ గా గుర్తించారు. యజమానిని స్టేషన్ కు పిలిపించి ఫోన్ అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

ఓటు హక్కు పరిరక్షణ కోసం భారీ నిరసన ర్యాలీ

- సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్,ఇండియా కూటమి పార్టీల ఆందోళన
- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు





ప్రజా అక్షరం,రామగుండం (ప్రతినిధి)అక్టోబర్ 7:-

ఓటు హక్కు పరిరక్షణ కోసం, సర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,54వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో ఇండియా కూటమిలోని భాగస్వాములైన పార్టీలతో కలిసి బుధవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఇండియా కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.ర్యాలీ అనంతరం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓట్ల సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించే పరిస్థితులు తలెత్తకుండా ఎన్నికల సంఘం పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.సర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న మార్పులు,తొలగింపులపై సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు.అర్హత ఉన్న ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు.ఓటు హక్కు కేవలం ఎన్నికల్లో పాల్గొనే హక్కు మాత్రమే కాదని,అది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు.ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, జవాబుదారీతనం ఉండాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం,అన్యాయం లేదా అర్హులైన ఓటర్లకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే ప్రజాస్వామ్య ప్రక్రియకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని,ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాల్సిందేనని నాయకులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ,ఇండియా కూటమి నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.అలాగే సర్ ప్రక్రియపై తలెత్తుతున్న అనుమానాలు, అభ్యంతరాలు మరియు ఓటర్ల హక్కుల పరిరక్షణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్పొరేటర్లు,
ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీలైన సిపిఐ, సిపిఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ,ఐఎన్టియుసి మరియు గంగ పుత్ర, ముదిరాజ్,యాదవ్,విశ్వ బ్రాహ్మణ,నాయి బ్రాహ్మణ, మాల,మాదిగ,మైనారిటీ, గౌడ,మిగతా కుల సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ఇండియా కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సర్పంచ్ కృషితో ప్రభుత్వ విప్ సహకారంతో సమస్యల పరిష్కారం



తుర్కపల్లి , అక్టోబర్ 7 ప్రజా అక్షరం న్యూస్తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ స్తంభాల సమస్య గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ కృషితో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో పరిష్కారం అయ్యింది. మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంగా ట్రాన్స్ఫారం షిప్పింగ్, అవసరమైన కొత్త ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాల సమస్యను గుర్తించారు. ఆయన ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతి వెంటనే స్పందించారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో ట్రాన్స్ఫారం షిప్పింగ్ పనులు, ప్రమాదకరంగా ఉన్న 11 ఇనుప విద్యుత్తు స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలను వేయించడం జరిగింది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతికి సహకరించిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు, నాయకులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామంలో గత కొన్నాళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇనుప విద్యుత్తు స్తంభాల సమస్యను ఎట్టకేలకు పరిష్కారం లభించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు

రైతు కన్నీళ్లకు కరెంట్ కోతలే కారణమా?

- త్రీ ఫేస్ కోతలతో ఎండుతున్న పంటలు.. పెట్టుబడి కళ్లముందే బూడిద
- ఐదెకరాల కౌలు పాలంలో రైతు దుబాషి భాస్కర్ ఆవేదన
- నీరు కోసం ఎదురుచూపులు.. పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు

దౌల్తాబాద్ అక్టోబర్ 7(ప్రజా అక్షరం)



ఆరుగాలం కష్టపడితేనే అన్నం పండుతుంది. చెమట చిందిస్తేనే పంట చేతికొస్తుంది. కానీ పంటకు కీలక సమయంలో నీరందకపోతే ఆ కష్టం అంతా వృథానే! ప్రస్తుతం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు దౌల్తాబాద్ చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు దుబాషి భాస్కర్. ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న ఆయనకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు పెద్ద సమస్యగా మారాయి. సమయానికి నీరందక పొలంలో పంట నెర్రెలు బారుతోంది. చేతికొచ్చే దశలో ఉన్న పంట కళ్లముందే వాడిపోతుంటే.. రైతు మాత్రం నిస్సహాయంగా చూస్తుండాల్సిన పరిస్థితి నెలకొంది.

కరెంట్ కోసం కళ్లప్పగించి..

చందాయిపేట, చెట్ల నర్సంపల్లి గ్రామాల శివారులోని వ్యవసాయ భూముల్లో సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ సరఫరా కీలకం. బోరు మోటార్లపైనే ఆధారపడి పంటలకు నీరందిస్తున్నారు. త్రీ ఫేస్ సరఫరా అందుబాటులో ఉన్నప్పుడే మోటార్లు నడిపి పొలాలకు నీరు పెట్టే అవకాశం ఉంటుంది. కానీ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. కరెంట్ వస్తుందేమోనని మోటారు వద్ద ఎదురుచూడటం. వచ్చిన వెంటనే పొలానికి పరుగులు తీయడం. మళ్లీ ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. ఈ ఎదురుచూపుల మధ్య పంట మాత్రం నీటి కోసం విలవిల్లాడుతోంది.

నెర్రెలు బారిన చేను..

ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకున్న భాస్కర్ పంట సాగు కోసం ఇప్పటికే భారీగా పెట్టుబడి పెట్టాడు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో పాటు కౌలు భారం కూడా ఉంది. పంట చేతికొచ్చే సమయంలో నీటి కొరత ఏర్పడటంతో ఆందోళన చెందుతున్నాడు. సమయానికి నీరు అందక పొలంలో నేల నెర్రెలు బారుతోంది. పంటకు నీటి అవసరం ఉన్న సమయంలోనే విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో పంట వాడిపోతోందని రైతు వాపోతున్నాడు. పంటను కాపాడుకునేందుకు ఇంతకాలం కష్టపడ్డాం. ఇప్పుడు నీరు పెట్టే సమయంలో కరెంట్ లేకపోతే ఏం చేయాలి? అని భాస్కర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.కౌలు రైతు పరిస్థితి మరింత భారంగా ఉంటుంది. భూమి తనది కాదు. పంట నష్టం వచ్చినా కౌలు మాత్రం చెల్లించాల్సిందే. పంట బాగా పండితేనే పెట్టుబడి తిరిగి వస్తుంది. ఆదాయం మిగులుతుంది. అదే పంట దెబ్బతింటే అప్పులు, కౌలు, పెట్టుబడుల భారం రైతు నెత్తినే పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో పంట చేతికొచ్చే దశలో విద్యుత్ సమస్య తలెత్తడం కౌలు రైతులను కలవరపెడుతోంది.



నీరు పెట్టలేకపోతున్నా.. పంటను కాపాడుకోలేకపోతున్నా..

పొలంలో పంట పరిస్థితిని చూసినప్పుడల్లా భాస్కర్ ఆవేదనకు గురవుతున్నాడు. ఒకవైపు పెట్టిన పెట్టుబడి. మరోవైపు పంటను కాపాడుకోవాలన్న తపన. కానీ నీరందించేందుకు విద్యుత్ సరఫరా సహకరించకపోవడంతో రైతు చేతులు కట్టేసినట్లవుతోంది.చేతికొచ్చిన పంటకు చివరి దశలో నీరు అందక ఎండిపోతే. రైతు చేసిన ఆరుగాలం శ్రమకు విలువ ఏమిటన్న ప్రశ్న తలెత్తుతోంది.

అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి..

వ్యవసాయానికి అవసరమైన సమయంలో త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోతే నష్టం తీవ్రంగా ఉంటుందని చెబుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.పంట ఎండిపోతే. రైతు గుండె ఎండిపోతుంది!రైతు పొలంలో పంట మాత్రమే పెరగదు. అతని ఆశలు కూడా పెరుగుతాయి. విత్తనం వేసిన రోజు నుంచి పంట చేతికొచ్చే రోజు వరకు కుటుంబం మొత్తం ఆ పంటపైనే ఆశలు పెట్టుకుంటుంది. అలాంటి పంటకు కీలక సమయంలో నీరు అందక ఎండిపోతుంటే. ఆ బాధను భరించడం రైతుకు అంత సులభం కాదు.

ప్రజా అక్షరం న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి

ప్రజా అక్షరంప్రతినిధి మారగోని శ్రీనివాస్ గౌడ్అక్టోబర్ 7 :
నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. రవి సూచించారు.మంగళవారం పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సైబర్ నేరాలపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి ఓ టీ పీ, బ్యాంక్ వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని తెలిపారు. ఆన్లైన్ లో డబ్బులు పంపే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని, ఉచిత బహుమతులు, లాటరీ తగిలిందని వచ్చే మెసేజ్ లను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని



కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు

బతుకమ్మ సంబరాలకు చెరువు శుద్ధీకరణ.

- పరిసరాల పరిశుభ్రతకు గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు.





దౌల్తాబాద్ అక్టోబర్ 7(ప్రజా అక్షరం)
రాబోయే బతుకమ్మ పండుగ సంబరాలను పురస్కరించుకుని దౌల్తాబాద్ గ్రామంలో చెరువు, పరిసర ప్రాంతాల శుద్ధీకరణ పనులను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టారు. సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ ఆధ్వర్యంలో చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగిస్తూ పరిశుభ్రత పనులు కొనసాగిస్తున్నారు.బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో చెరువు వద్దకు వచ్చే అవకాశం ఉండటంతో వారికి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ శుద్ధీకరణ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. పండుగను ఆనందోత్సాహాలతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు గ్రామపంచాయతీ తరఫున అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.చెరువు పరిసర ప్రాంతాల్లో వ్యర్థాలు, పిచ్చిమొక్కలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతను కాపాడేందుకు సహకరించాలని కోరారు. బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ తరఫున అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బుద్ద రమేష్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, పాలకవర్గ సభ్యులు కేసారం నాగరాజు, పాపగౌని ప్రవీణ్‌గౌడ్, కర్రోల రజిత, మల్లేశం, గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుమల రాజగోపాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలనకు బాహ్య మూల్యాంకనం

- జిల్లా డీసీఈబీ చైర్మన్ చక్రపాణి.



దౌల్తాబాద్ అక్టోబర్ 7(ప్రజా అక్షరం)
విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించడంతో పాటు మూల్యాంకనంలో పారదర్శకత, నాణ్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం బాహ్య మూల్యాంకన విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా డీసీఈబీ చైర్మన్ చక్రపాణి తెలిపారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాహ్య



మూల్యాంకన కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మూల్యాంకన ప్రక్రియను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.9వ తరగతి సమ్మేటివ్ అసెస్‌మెంట్--× పరీక్షల జవాబు పత్రాలను బాహ్య మూల్యాంకనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చక్రపాణి తెలిపారు. ఇందులో భాగంగా సాంఘిక శాస్త్రం సబ్జెక్టుకు సంబంధించిన పరీక్ష పత్రాల మూల్యాంకనం చేపట్టినట్లు పేర్కొన్నారు. బాహ్య మూల్యాంకనంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేసి, వారి విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఒక ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థుల పరీక్ష పత్రాలను బాహ్య మూల్యాంకనం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తూ మూల్యాంకన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. పరీక్షల మూల్యాంకన ంలో నాణ్యత, పారదర్శకత పాటిస్తూ కార్యక్రమాన్ని విజయ వం తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సాం ఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వీరేశం, రవీందర్, జంపన్న, దశరథం, రమాదేవి, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి ఆవరణలో గంజాయి సాగు

:- పోలీసుల దాడిలో మూడు మొక్కలు స్వాధీనం.
నిందితుడిపై కేసు నమోదు

ప్రజా అక్షరం,రామగుండం (ప్రతినిధి) అక్టోబర్ 7:
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ ఆదేశాల



మేరకు టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు,చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ పర్యవేక్షణలో కోటపల్లి ఎస్ఐ శివనీతి రాజశేఖర్, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ జె.లక్ష్మణరావు పోలీసు సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు ఎదుళ్లబందం గ్రామానికి చెందిన దుర్గం మహేష్ (33), తండ్రి చంద్రయ్య ఇంటి ఆవరణలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్న మహేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడ సాగు చేస్తున్న మూడు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న మొక్కలను వ్యవసాయ శాఖ ఏఈఓ పరిశీలించి అవి గంజాయి మొక్కలేనని నిర్ధారించారు.వీటిలో రెండు మొక్కలు 12 అంగుళాలు,మరో మొక్క 14 అంగుళాల ఎత్తు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.స్వాధీనం చేసుకున్న మూడు మొక్కల విలువ సుమారు రూ.4,600 ఉంటుందని అంచనా వేశారు.గంజాయి సాగు, విక్రయాలు,రవాణా,వినియోగానికి పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ రాజశేఖర్ సూచించారు.

ఖాళీ సింగరేణి స్థలాల్లో ప్రజా పనులకు అభ్యంతరం వద్దు

:- మేయర్ మహంకాళి స్వామి

ప్రజా అక్షరం,రామగుండం (ప్రతినిధి) అక్టోబర్ 7 :-
ప్రజా ప్రయోజనార్థం ఖాళీ సింగరేణి స్థలాలను ప్రభుత్వశీ ఉపయోగించుకోవడానికి అభ్యంతరం వ్యక్తం చేయవద్దని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి సింగరేణి అధికారులను కోరారు. బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె.అరుణ శ్రీ తో కలిసి సింగరేణి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఏ ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నగరంలో ప్రతి ఒక్కరికీ పైప్ లైన్ల ద్వారా రక్షిత మంచినీటి సరఫరా చేయాలనే సదుద్దేశ్యంతో ఆర్జి వన్,ఆర్జి టూ ఏరియాలలో నాలుగు ప్రాంతాల్లో ఉపరితల జలాశయాలు ప్రతిపాదించి స్థలం కేటాయించాలని కోరుతూ సింగరేణి ఉన్నతాధికారులకు లేఖ రాసి అనుమతి కోసం వేచి చూస్తున్నామని తెలిపారు.ఈ క్రమంలో ఫండ్స్ లాప్స్ కాకుండా వచ్చే వేసవి కాలం నాటికి మంచినీళ్లు అందించాలనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశాలతో నిర్మాణాలు ప్రారంభిస్తే సింగరేణి స్థానిక అధికారులు పనులు ఆపడం సరికాదన్నారు.అలాగే వైఎస్ఆర్ పట్టాలు కలిగి ఉన్న వాళ్ళు ఇందిరమ్మ పథకం కింద ఇంటి నిర్మాణశీ ప్రారంభిస్తే పని నిలిపివేయాలని సింగరేణి అధికారులు ఒత్తిడి



తీసుకురావడం కూడా సరైన చర్య కాదన్నారు.తిలక్ నగర్ , ఎల్ బి నగర్ లలో షాపింగ్ గదుల నిర్మాణ పనులపై కూడా అభ్యంతరం వ్యక్తం చేయడం సమంజసం కాదని, ప్రత్యామ్నాయ స్థలం లేని పరిస్థితుల్లో సింగరేణి సంస్థకు అవసరం లేని స్థలాల్లో ప్రజలకు ఉపయోగపడే వాటర్ ట్యాంక్ ల నిర్మాణశీ ప్రారంభించిన నేపథ్యంలో పనులు కొనసాగడానికి సహకరించాలని,స్వంత ఇల్లు లేని పేదలు ప్రయోజనం పొంద డానికి ఉద్దేశించిన ప్రతిష్టాత్మక ప్రభుత్వ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విజయవంతం కావడానికి సింగరేణి స్థలాల్లో చిరకాలంగా నివాసం ఉంటున్న వారిని,వైఎస్ఆర్ పట్టా ఉన్న వారిని ఇంటి నిర్మాణశీ ఆపాలని ఒత్తిడి చేయవద్దని కోరారు. తిలక్ నగర్,ఎల్ బి నగర్ లలో షాపింగ్ గదుల నిర్మాణం విషయంలో కూడా అభ్యంతరం వ్యక్తం చేయవద్దని కోరారు. ఈ సమావేశంలో ఆర్జి వన్ ఎస్ఓటు జిఎం చంద్ర శేఖర్,ఆర్జి వన్,టూ ఎస్టేట్ అధికారులు నీలేష్,సునీత, నగర పాలక సంస్థ ఇఇ శాంతి స్వరూప్,సింగరేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తప్పిపోయిన మహిళను కుటుంబానికి అప్పగించిన రాజాపేట పోలీసులు

రాజాపేట, అక్టోబర్ 7(ప్రజా అక్షరం):సుమారు 200 కిలోమీటర్ల దూరంలో తప్పిపోయిన మహిళను రాజాపేట పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం, గ్రామానికి చెందిన సర్పంచ్ అరిగే ధర్మతేజ సోదరి జ్యోతి ఆదివారం ఉదయం ఇంటి నుంచి తప్పిపోయింది. మూడు రోజులుగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గాలించినా ఆచూకీ లభించలేదు.ఈ క్రమంలో జ్యోతి మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని దెగ్లూర్‌లో బస్సు దిగి, మద్నూర్, బిచ్కుంద మీదుగా హైదరాబాద్‌కు చేరుకున్నట్లు తెలిసింది. అనంతరం హైదరాబాద్ నుంచి భువనగిరి వైపు వచ్చి రాజాపేటకు చేరుకుంది. మతిస్థిమితం సరిగా లేని జ్యోతిని రాజాపేట ఎస్సై తఖియొద్దీన్,ఏఎస్సై నాయుడు, పోలీసు బృందం చొరవతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. మంగళవారం



రాత్రి 9 గంటల సమయంలో సమాచారం అందుకున్న సర్పంచ్ ధర్మతేజ బీర్కూరు నుంచి హుటాహుటిన బయలుదేరి బుధవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో రాజాపేటకు చేరుకున్నారు. తన సోదరి జ్యోతిని క్షేమంగా చూసి ఆనందం



వ్యక్తం చేశారు. ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించిన రాజాపేట పోలీసులకు ధర్మతేజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 200 కిలోమీటర్లకు పైగా దూరంలో తప్పిపోయిన తన సోదరిని గుర్తించి క్షేమంగా అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్ ధర్మతేజ అన్నారు. పోలీసులు అందిస్తున్న ఇలాంటి సేవలతో ప్రజల్లో భద్రతా భావం పెరుగుతుందని, ప్రజలు నిర్భయంగా తమ పనులు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పోలీసు శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తఖియోద్దీన్ , ఏఎస్సై నాయుడు, రాజు నాయక్, జ్యోతి భర్త విట్టల్, స్నేహితుడు రమేష్ పాల్గొన్నారు.

రామన్నపేట ఎంఈఓ తంగెళ్ల సురేందర్ రెడ్డి కి అరుదైన గౌరవం

యాదాద్రి భువనగిరి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక

మన ప్రజా అక్షరం/రామన్నపేట, అక్టోబర్ 07:
రామన్నపేట మండల విద్యాశాఖాధికారి గా విధులు నిర్వహిస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమన్వయంతో నిత్యం కృషి చేస్తూ రామన్నపేట మండలానికి జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్న తంగెళ్ల సురేందర్ రెడ్డి కి అరుదైన గౌరవం దక్కింది.యాదాద్రి భువనగిరి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఆయనకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు ఈ కార్యక్రమములో ప్రదాన కార్యదర్శి కె రవీందర్, ట్రెజరీ గా



పల్వాయి వెంకటయ్య , రాష్ట్ర కౌన్సిలర్ వేణుగోపాల్ , నిర్మల , కనక రాజుమాజి అధ్యక్షులు మాగీ సురేష్ రెడ్డియాదాద్రి జిల్లా రామన్నపేట మండలం గె జిటెడ్ఉపాధ్యాయులు పాల్గొన్నారు నిత్య కృషిశీలి, కార్యదీక్షాపరులు, నిత్య చైతన్యశీలిగా పేరుగాంచిన సురేందర్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగం మరింత అభివృద్ధి చెందాలని, మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని రామన్నపేట ఉపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా అక్షర న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

గంజాయి సేవిస్తున్న 8 మంది అరెస్ట్

- జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసుల నమోదు



సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 7

మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జీడిమెట్ల పోలీసులు గంజాయి సేవిస్తున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన తనిఖీల్లో గంజాయి సేవిస్తున్న వారిని గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.అరెస్టైన 8 మందిపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (చీఖూా) చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. గంజాయి స్వాధీనం, రవాణా, సరఫరా, విక్రయం, సేవనానికి పాల్పడుతున్న వారిపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం లేదా సరఫరాకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జీడిమెట్ల పోలీసులు హెచ్చరించారు.

ఆర్వీ పట్నాయక్ ను కలిసిన రఘునాథాచార్యులు



వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07

తెలుగు సినీ పరిశ్రమలో లెజెండ్ సంగీత దర్శకు డిగా తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న ఆర్వీ పట్నాయక్ ను వెంకటాపూర్ మండల కేంద్ర లోని రామాలయ పూజారి ముదుంబ రఘునాథాచార్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంగీత ప్రియులను ఆలరించే మరిచిపోలేని ఎన్నో మధుర గీతాలను అందిస్తున్నందుకు అభినందిస్తూ ఆయనను సత్కరించారు. సమాజంలో అన్ని రంగాల వారిని ప్రభావితం చేసేలా మీ సంగీతం, పాటలు, చిత్రాలు ఉన్నాయని ప్రశంసించారు. సమయం చూసుకొని యునెస్కో గుర్తింపుపొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించాలని ఆయనకు అన్నారు. తన కోడలు శ్రీరాగాను ఆయనకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, పురుషోత్తం పాల్గొన్నారు.



మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ...



బాలానగర్ అక్టోబర్ 08

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని హస్మాత్‌పేట్ అబ్రహాం నగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సాదిక్ బాయ్ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పరామర్శించారు. అబ్రహాం నగర్‌లోని సాదిక్ బాయ్ నివాసానికి వెళ్లిన ముద్దం నర్సింహ యాదవ్, కుటుంబ సభ్యులను కలిసి మృతుడి మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాద సమయంలో వారు ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ, కుటుంబంలో యువ సభ్యుడిని కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. మృతుడి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు ఇర్ఫాన్, కార్యదర్శి హరినాథ్, సిహెచ్. పోచయ్య, బాబా, మెరాజ్, ఐలేష్ తదితరులు పాల్గొని మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

రీ సర్వే నవంబర్ 30లోగా పూర్తి చేయాలి.

- ప్రతి మండలంలో రెండు గ్రామాల్లో భూభారతి సర్వే.



సిద్దిపేట అక్టోబర్ 7(ప్రజా అక్షరం ప్రతినిధి)

జిల్లాలో ప్రతి మండలానికి ఎంపిక చేసిన రెండు గ్రామాల్లో భూముల రీ సర్వే కార్యక్రమాన్ని నవంబర్ 30లోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భూభారతి భూముల రీ సర్వేపై రెవెన్యూ, సర్వే ల్యాండ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రీ సర్వే ప్రక్రియపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలోని ప్రతి మండలంలో ఎంపిక చేసిన రెండు గ్రామాల్లో భూముల ఈ-సర్వే, రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన గ్రామాల్లో రెవెన్యూ, ల్యాండ్ సర్వే అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంబంధిత భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో భూముల సర్వే నిర్వహించాలని ఆదేశించారు.భూముల రికార్డు లు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. సర్వే సందర్భంగా ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఎంపిక చేసిన గ్రామాల్లో రీ సర్వే పనులను వేగవంతం చేసి నవంబర్ 30వ తేదీలోగా పూర్తి చేసి నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఏడీ ల్యాండ్ సర్వే ఆర్. సుదర్శన్, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

పోలీసుల బలంతో ప్రజాస్వామ్య ఉద్యమాన్ని ఆపలేరు

:- ఓటు హక్కు కోసం చివరి శ్వాస వరకు పోరాటం.

'ఇండియా ఫర్ డెమోక్రసీ' నినాదంతో పోరుబాట.

:- ఢిల్లీ వీధుల్లో ఎంపీ వంశీకృష్ణ గర్జన



ప్రజా అక్షరం,రామగుండం (ప్రతినిధి) అక్టోబర్ 7 :-

దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను,ప్రజల ఓటు హక్కు ను పరిరక్షించేందుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మరోసారి గళమెత్తారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన నిరసనను అడ్డుకునేందుకు భారీగా పోలీసులను మోహరించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."ప్రజల గొంతును పోలీసుల బలం తో అణచలేరు.ప్రజాస్వామ్యాన్ని నిర్బంధించలేరు.ఓటు హక్కు కోసం మా పోరాటం ఆగదు" అంటూ వంశీకృష్ణ స్పష్టం చేశారు. నిరసనలో భాగంగా "ఇండియా ఫర్ డెమోక్రసీ " ప్లకార్డును ప్రదర్శిస్తూ వంశీకృష్ణ ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ నిబద్ధతను చాటారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా లేకుం డా చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర ప్రశ్నలు తలెత్తేలా చేస్తోందని ఆయన మండిపడ్డారు.ప్రజల తరఫున ప్రశ్నిస్తే పోలీసులతో అడ్డుకోవడం, నిర్బంధించడం ద్వారా ఉద్య మాలను ఆపాలని ప్రయత్నించడం సరికాదని వంశీకృష్ణ అన్నా రు.అధికా రం శాశ్వతం కాదని ప్రజాస్వామ్యం రాజ్యాంగం, ప్రజల ఓటు హక్కే శాశ్వతమని ఆయన స్పష్టం చేశారు. "మమ్మల్ని అడ్డుకోవ చ్చు, నిర్బంధిం చవచ్చు కానీ ప్రజల గొంతును అడ్డుకోలేరు. ప్రజాస్వామ్యం కోసం మా పోరాటం ఢిల్లీలో ఆగదు.. దేశవ్యాప్తం గా కొనసాగుతుంది" అని వంశీకృష్ణ ధ్వజమెత్తారు. ప్రజల ఓటు హక్కును బలహీనపరిచే ఏ చర్యనైనా తీవ్రంగా వ్యతిరేకిస్తా మని, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తేల్చిచెప్పారు.

రాజ్యాంగంతోనే దళితులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం

--అంబేద్కర్ ఆశయ సాధనకు ఇది నిదర్శనం : తాడికొండ రాజయ్య, ఇటిక్యాల పురుషోత్తం







రాజాపేట,అక్టోబర్ 7(ప్రజా అక్షరం):

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే దళితులకు చట్టసభలు, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం లభిస్తోందని తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య,రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం, మీర్‌పేట మాజీ కార్పొరేటర్ పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనలో దళితుల రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యం కీలకమని అన్నారు. మండల కేంద్రంలోని మీనాక్షి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దళిత సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడికొండ రాజయ్య, ఇటిక్యాల పురుషోత్తం, మీర్‌పేట మాజీ కార్పొరేటర్ హాజరయ్యా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలో అంబేద్కర్ రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్ల కారణంగా దళితులు చట్టసభలతోపాటు గ్రామస్థాయి స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ప్రజలకు సేవలందిస్తున్నా రని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, సామాజిక మార్పులో దళిత ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. దళిత ప్రజాప్రతినిధులు తమ పదవులను ప్రజాసేవకు వేదికగా ఉపయోగించుకోవాలని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, విద్య, ఉపాధి, సంక్షేమం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అంబే ద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం దళిత సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంగల్ల కృష్ణ,శ్రీను, కొమ్ము పాండు, సర్పంచ్‌లు కోయ మధు, ఇంజ లక్ష్మి, గంధం మల్ల నవనీత నరసింహులు, నడిమిటి నరేష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో గిరిజన మినీ గురుకులం,మోడల్ స్కూల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, అక్టోబర్ 07:

మల్లాపూర్ మండలంలోని గిరిజన మినీ గురుకులం, టీజీ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం సందర్శించి, విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, మౌలిక వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశా లలోని తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధనా విధానం, విద్యార్థుల విద్యా ప్రగతి, తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా పరిస్థితులు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, భోజనం తదితర అంశాలపై వివరాలు తెలుసుకు న్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, బోధనా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాల ని, విద్యార్థుల లో విద్యా సామర్థ్యాలు పెంపొందిం చేలా ప్రత్యేక దృష్టి సారిం చాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా సంస్థల్లో అవసర మైన అన్ని వసతులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యా ప్రమాణాలను



ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

42 బంతుల్లో సెంచరీ.. రోహిత్, విరాట్ సరసన టీమిండియా కెప్టెన్



: వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20లో శ్రేయస్ అయ్యర్ 42 బంతుల్లోనే తొలి టీ20 సెంచరీ బాదాడు. టెస్టు, వన్డే, టీ20 మూడు ఫార్మాట్లలో సెంచరీ సాధించిన 7వ భారత ఆటగాడిగా నిలిచాడు. రోహిత్, విరాట్, గిల్ లాంటి ప్లేయర్ల రికార్డు క్లబ్‌లో శ్రేయస్ చేరాడు.

భారత క్రికెట్ అభిమానులకు శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన వినోదాన్ని పంచాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20 పోరులో కళ్ళు చెదిరే ప్రదర్శనతో హోరెత్తించాడు. సునాయాసంగా సిక్సర్లు భాది, విధ్వంసకర సెంచరీతో భారత్‌ను ఒంటి చేత్తో గెలిపించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో సెంచరీలు సాధించిన అత్యంత అరుదైన భారత దిగ్గజాల జాబితాలో శ్రేయస్ అయ్యర్ పేరు ముద్రించుకున్నాడు.

కేవలం 42 బంతుల్లోనే శతకంవెస్టిండీస్ విధించిన 172 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రేయస్ అయ్యర్ పూనకం వచ్చినట్లు ఆడాడు. కేవలం 42 బంతుల్లోనే తన తొలి టీ20 అంతర్జాతీయ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మొత్తం 43 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 237.21 స్ట్రైక్ రేట్‌తో 102 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. ఇషాన్ కిషన్ చక్కటి సహకారం అందించడంతో టీమిండియా 15వ ఓవర్‌లోనే లక్ష్యాన్ని ఊదేసింది.మూడు ఫార్మాట్లలో సెంచరీల ప్రయాణం ఇదేశ్రేయస్ అయ్యర్ అంతర్జాతీయ వన్డేల్లో తొలి సెంచరీని 2020 ఫిబ్రవరి 5న న్యూజిలాండ్‌పై హ్యామిల్టన్‌లో సాధించాడు. ఆ తర్వాత టెస్టుల్లో అరంగేట్రం చేసిన తొలి మ్యాచ్‌లోనే (2021 నవంబర్ 25) సెంచరీ బాదాడు. ఇప్పుడు టీ20ల్లో కూడా సెంచరీ బాది, మూడు ఫార్మాట్లలో సెంచరీల మైలురాయిని చేరుకున్న సువర్ణ అధ్యాయాన్ని పూర్తి చేశాడు.

హోమ్ లోన్ ఒం ప్రాపర్టీ లోన్.. మీకు ఏది బెస్ట్..? ఈ చిన్న తప్పులతో జేబుకు చిల్లే..!



మనిషి జీవితంలో ఆర్థిక భద్రతను నిర్మించుకోవడంలో స్థిరాస్తుల కొనుగోలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుంది. సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడానికో లేదా ఇప్పటికే ఉన్న ఆస్తుల విలువ ఆధారంగా తక్షణ అవసరాలకు డబ్బుల కోసం బ్యాంకులు ప్రధానంగా రెండు రకాల లోన్ సౌకర్యాలను అందిస్తున్నాయి. అవే హోమ్ లోన్, ప్రాపర్టీ లోన్. ఈ రెండింటి నిబంధనలు పూర్తిగా వేర్వేరు కాబట్టి మీ ప్రస్తుత అవసరానికి తగినదాన్ని ఎంచుకోవడం ఎంతో ముఖ్యం. హోమ్ లోన్ అనేది కొత్తగా ఒక ఇంటిని, ప్లాట్‌ను కొనడానికి లేదా సొంత స్థలంలో నూతన ఇళ్లు నిర్మించుకోవడానికి మాత్రమే బ్యాంకులు మంజూరు చేసే లోన్. దీనిని పొందడానికి దరఖాస్తుదారుడికి మెరుగైన క్రెడిట్ స్కోర్‌తో పాటు లోన్ సకాలంలో చెల్లించగల స్థిరమైన ఆదాయం ఉండటం తప్పనిసరి. బ్యాంకుల మధ్య నెలకొన్న తీవ్ర పోటీ కారణంగా హోమ్ లోన్లకు వడ్డీ రేట్లు తక్కువగా ఉండటంతో పాటు 20 నుంచి 30 సంవత్సరాల వరకు సుదీర్ఘ కాలవ్యవధిలో రీపేమెంట్ చేసుకునే వెసులుబాటు లభిస్తుంది.

మరోవైపు ఆస్తిపై లోన్ అనేది ఇప్పటికే మీ పేరిట ఉన్న నివాస లేదా వాణిజ్య స్థలాన్ని బ్యాంకు వద్ద తాకట్టు పెట్టి నగదు పొందే పద్ధతి. ఇందులో వచ్చే నిధులను ఇంటి నిర్మాణానికే కాకుండా వ్యాపార విస్తరణ, ఉన్నత చదువులు, వివాహ ఖర్చులు లేదా అత్యవసర వైద్య ఖర్చుల వంటి ఏ అవసరానికైనా ఎటువంటి ఆంక్షలు లేకుండా ఉపయోగించుకోవచ్చు. అయితే ఈ లోన్‌లో మీ ఆస్తి మార్కెట్ విలువను బట్టి మాత్రమే డబ్బులు వస్తాయి. ఉదాహరణకు మీ ఆస్తి విలువ రూ.1 కోటి ఉంటే బ్యాంకు రూల్స్ ప్రకారం రూ. 50 లక్షల నుండి రూ. 70 లక్షల వరకే లోన్ లభిస్తుంది తప్ప పూర్తి కోటి రూపాయలు ఇవ్వరు. ఈ రెండింటిలో ఏది మీకు సరైనదో తేల్చుకోవడానికి మీ అవసరమే గీటురాయి. మీరు కొత్తగా ఇంటిని తీసుకోవడం లేదా సొంత స్థలంలో కట్టుకోవాలనుకుంటే తక్కువ వడ్డీకే లభించే హోమ్ లోన్ బెస్ట్ ఆప్షన్. అలా కాకుండా ఇప్పటికే మీ వద్ద ఉన్న ఫ్లాట్ లేదా ఖాళీ స్థలాన్ని ఉపయోగించి కొత్త వ్యాపారం ప్రారంభించాలన్నా, లేదా పెద్ద మొత్తంలో డబ్బు అవసరమైనా దాన్నిపై లోన్ తీసుకోవడం సరైన అవుతుంది.

రాడనుకున్నారా.. రాలేడనుకున్నారా.. 4 ఏళ్ల తర్వాత టీమిండియాలోకి భువీ రీఎంట్రీ..!



టీమిండియా టీ20 జట్టులో ఊహించని రీఎంట్రీ చోటుచేసుకుంది. న్యూజిలాండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల ు20× సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. 16 మంది సభ్యులతో కూడిన ఈ స్క్వాడ్‌లో అనుభవజ్ఞుడైన పేసర్ భువనేశ్వర్ కుమార్)కు చోటు దక్కింది. దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత అతడు మళ్లీ భారత టీ20 జట్టులోకి వచ్చాడు. మరోవైపు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కు విశ్రాంతి ఇచ్చారు. సైడ్ స్ట్రెయిన్ గాయం కారణంగా ఇటీవల జట్టుకు దూరమైన వరుణ్ చక్రవర్తి పూర్తి ఫిట్‌నెస్ సాధించి తిరిగి స్క్వాడ్‌లోకి వచ్చాడు.

నాలుగేళ్ల తర్వాత భువీ రీఎంట్రీ..న్యూజిలాండ్ సిరీస్‌కు ఎంపికైన జట్టులో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న పేరు భువనేశ్వర్ కుమార్. 36 ఏళ్ల రైట్ ఆర్మ్ పేసర్ చివరిసారిగా 2022లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్ సమయంలో భారత జట్టులో కనిపించాడు.ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన భువీ.. ు20 ఫార్మాట్‌లో తన ప్రభావాన్ని కొనసాగించాడు. ముఖ్యంగా ఖూలో అతడి ప్రదర్శన సెలెక్టర్లను ఆకట్టుకుంది. గత రెండు ఖూ సీజన్లలో =జదీ టైటిల్ విజయాల్లో భువనేశ్వర్ కీలక పాత్ర పోషించినట్లు ఇచ్చిన వివరాలు పేర్కొంటున్నాయి.గత 30 ఇన్నింగ్స్‌ల్లో భువనేశ్వర్ 45 వికెట్లు పడగొట్టాడు. 2026 ఖూ ు20 లీగ్‌లోనూ 14 వికెట్లు తీసుకోవడంతో సెలెక్టర్ల దృష్టిని మరోసారి ఆకర్షించాడు. ఫలితంగా ఇప్పుడు భారత జట్టులోకి అతడికి కమ్‌బ్యాక్ దక్కింది.బుమ్రాకు విశ్రాంతి.. వరుణ్‌కు ఛాన్స్..న్యూజిలాండ్ టీ20 సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రాను ఎంపిక చేయలేదు. రాబోయే ూణ×లపై దృష్టి పెట్టే ప్రణాళికలో భాగంగానే అతడికి టీ20ల్లో విశ్రాంతి ఇచ్చినట్లు సమాచారం.ఇక వరుణ్ చక్రవర్తి పూర్తి ఫిట్‌నెస్ సాధించి టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. సైడ్ స్ట్రెయిన్ గాయం కారణంగా వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌తో పాటు ఆసియా క్రీడలకు కూడా అతడు దూరమయ్యాడు. ఇప్పుడు న్యూజిలాండ్ సిరీస్‌తో తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టనున్నాడు.శ్రేయస్ అయ్యర్ కెప్టెన్..న్యూజిలాండ్‌తో ఐదు ు20×లకు శ్రేయస్ అయ్యర్ (ూష్ట్రతీవఝుం

మ్యాచ్ మధ్యలో డేటా అయిపోందా? నో టెన్షన్.. రూ. 50 లోపు 5 ఉత్తమ డేటా బూస్టర్ ప్లాన్‌లు!



భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోని తొలి టీ20 మ్యాచ్ జరుగుతోంది. అక్టోబర్ 6న, లక్నోలోని ఎకానా స్టేడియంలో జరుగుతోంది. అయితే మ్యాచ్‌లు చూస్తున్న సమయంలో డేటా అయిపోతుంటుంది. రోజువారీ ఇంటర్నెట్ వాడకం కారణంగా చాలా మంది తమ రోజువారీ 1.5+దీ లేదా 2+దీ కోటాను దాదాపుగా పూర్తి చేసి ఉంటారు. లైవ్ స్ట్రీమింగ్ సమయంలో బఫరింగ్ లేదా "డేటా ఓవర్" సందేశాలు మ్యాచ్ ఆనందాన్ని పాడు చేస్తాయి. అందుకే డేటా బూస్టర్ ప్లాన్‌ను పరిగణించండి. రిలయన్స్ జియో రూ.50 కంటే తక్కువ ధరకే అనేక సరసమైన డేటా బూస్టర్ ప్లాన్‌లను అందిస్తోంది. ఈ మ్యాచ్ కోసం మీకు ఉత్తమంగా సరిపోయే ఐదు డేటా ప్యాక్‌లను ఇప్పుడు చూద్దాం..జియో రూ.11 ప్లాన్:ఒకవేళ మ్యాచ్ చివరి ఓవర్ల ఉత్కంఠభరితమైన దశకు చేరుకున్నప్పుడు, డేటా అయిపోయిందని స్క్రీన్‌పై అకస్మాత్తుగా ఒక పాప్-అప్ కనిపిస్తే, ఈ ప్లాన్ మీకు పెద్ద ఆసరాగా నిలుస్తుంది. కేవలం రూ. 11తో చేసే ఈ రీఛార్జ్, ఒక గంట వ్యాలిడిటీతో 10 +దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ఎలాంటి అంతరాయం లేదా బఫరింగ్ లేకుండా మ్యాచ్ చివరి 30 నుండి 40 నిమిషాలను హై క్వాలిటీలో చూడాలనుకునే వీక్షకులకు ఈ ప్యాక్ చాలా ఉత్తమమైనది. ఒక గంట తర్వాత లేదా డేటా కోటా పూర్తయినప్పుడు ఇంటర్నెట్ 64 ఖఎజూం వేగంతో కొనసాగుతుంది జియో రూ.19 ప్లాన్:ఒకవేళ మీ ఫోన్‌లో ఆ రోజుకు సరిపడా కొంత డేటా ఇప్పటికే మిగిలి ఉండి, మ్యాచ్ ముగిసేలోపు అది అయిపోతుందని మీరు భావిస్తే, రూ.19 ప్లాన్ అత్యంత పొదుపైన ఎంపిక కావచ్చు. ఈ ప్యాక్ 1 రోజు వ్యాలిడిటీతో 1+దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. 480జూ లేదా 720జూలో మ్యాచ్ చూస్తూ, చివరి కొన్ని ఓవర్లను స్ట్రీమ్ చేయడానికి కొద్దిపాటి బ్యాకప్ మాత్రమే అవసరమైన వినియోగదారులకు ఇది చాలా అనువైనది. కోటా అయిపోయిన తర్వాత కూడా 64 ఖఎజూం వేగంతో అపరిమిత కనెక్టివిటీ కొనసాగుతుంది.జియో రూ.29 ప్లాన్:ఒకవేళ మీరు ఆ రోజుకి కేటాయించిన డేటా కోటాను దాదాపుగా వాడేసి, మొత్తం 20 ఓవర్ల మ్యాచ్‌ను మీ ఫోన్‌లోనే మొదలు నుండి చివరి వరకు చూడాలనుకుంటే, రూ.29 ప్యాక్ మీకు ఉత్తమంగా సరిపోవచ్చు. ఇది 2 రోజుల వ్యాలిడిటీతో మొత్తం 2+దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. సాధారణంగా, 720జూ ుణ క్వాలిటీలో 3-3.5 గంటల ు20 మ్యాచ్ చూడటానికి సుమారు 1.8+దీ నుండి 2+దీ డేటా ఖర్చవుతుంది. అందువల్ల ఈ ప్లాన్ మీరు మ్యాచ్‌ను పూర్తి చేయడంతో పాటు, మరుసటి రోజు కోసం కొంత డేటాను బ్యాకప్‌గా ఉంచుకోవడానికి కూడా వీలు కల్పిస్తుంది.జియో రూ.39 ప్లాన్:

మ్యాచ్ చూడటమే కాకుండా మ్యాచ్ తర్వాత సోషల్ మీడియా రీల్స్, స్కోర్‌కార్డ్ విశ్లేషణ, అర్ధరాత్రి వీడియో స్ట్రీమింగ్‌ను కూడా ఆస్వాదించాలనుకునే వారికి రూ. 39 ప్లాన్ ఉత్తమమైన ఎంపిక. ఈ ప్యాక్ 3 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. రోజుకు 3 +దీ చొప్పున మొత్తం

ఏం క్యాచ్ రా ఛోటా ప్యాకెట్..



లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియం వేదికగా భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న తొలి ు20×లో ఇషాన్ కిషన్ అద్భుత ఫీల్డింగ్‌తో మెరిశాడు. బౌండరీకి సమీపంలో దూసుకెళ్లి, నేలపై స్లైడ్ చేస్తూ అతడు అందుకున్న క్యాచ్ మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచింది. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో మాథ్యూ ఫోర్డ్ కొట్టిన బంతిని ఇషాన్ రెండు చేతులతో ఒడిసిపట్టాడు. క్యాచ్ పూర్తి చేసిన వెంటనే ఇషాన్ ముఖంలో కనిపించిన ఆశ్చర్యమే ఆ ప్రయత్నం ఎంత కష్టమైనదో చెప్పింది. అంతేకాదు, అతడు వికెట్ కీపింగ్ గ్లోవ్స్ కూడా ధరించి లేడు. సంజూ శాంసన్ కీపింగ్ చేస్తుండటంతో ఫీల్డర్‌గా ఉన్న ఇషాన్ ఈ అద్భుతాన్ని సాధించాడు.బౌండరీ దగ్గర ఇషాన్ కిషన్ సూపర్ క్యాచ్..వెస్టిండీస్ ఇన్నింగ్స్ 15వ ఓవర్‌లో ఈ అద్భుత ఘటన చోటుచేసుకుంది. కుల్దీప్ యాదవ్ వేసిన బంతిని మాథ్యూ ఫోర్డ్ () డీప్ మిడ్ వికెట్ వైపు బలంగా కొట్టాడు.అసలు పరీక్ష అక్కడితో ముగియలేదు. బౌండరీ రోప్‌కు చాలా దగ్గరగా ఉన్న ఇషాన్.. క్యాచ్ తీసుకున్న తర్వాత తన శరీరం రోప్‌ను తాకకుండా అద్భుతమైన బ్యాలెన్స్ చూపించాడు. ఒక్క క్షణం ఆలస్యమైనా క్యాచ్ చేజారే అవకాశం ఉన్న పరిస్థితిలో అతడు టైమింగ్‌ను పర్ఫెక్ట్‌గా కలిపాడు.గ్లోవ్స్ లేకుండానే అద్భుతం..

ఈ క్యాచ్‌ను మరింత ప్రత్యేకంగా మార్చిన అంశం ఇషాన్ కిషన్ వికెట్ కీపింగ్ గ్లోవ్స్ ధరించి లేకపోవడం. ఈ మ్యాచ్‌లో సంజూ శాంసన్ వికెట్ కీపింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.అయినా ఇషాన్ తన సహజమైన హ్యాండ్ స్కిల్స్‌తో బంతిని కంట్రోల్ చేశాడు. క్యాచ్ పూర్తయిన తర్వాత ఇషాన్

అతి తక్కువ రీఛార్జ్‌తో ఇప్పుడు 380 రోజుల వ్యాలిడిటీ..



ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (దీూచీూ) తన వినియోగారులకు తక్కువ ధరల్లో అద్భుతమైన ప్లాన్స్‌ను తీసుకువస్తోంది. సాధారణంగా ఈ ప్లాన్‌కు 365 రోజుల వ్యాలిడిటీ ఉన్నప్పటికీ, శుభవార్త ఏమిటంటే, ఇప్పుడు కంపెనీ అదనపు వ్యాలిడిటీని అందిస్తోంది. అంటే ఇప్పుడు ఇది మొత్తం 380 రోజుల వ్యాలిడిటీని అందిస్తోంది. ఈ ప్లాన్‌లో లభించే ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం.బిఎస్ఎన్ఎల్ రూ. 2399 ప్లన్:దీూచీూ ఒక సంవత్సర కాలానికి రూ. 2,399 కే చవకైన ప్రీపెయిడ్ ప్లాన్‌ను అందిస్తోంది. సాధారణంగా ఈ ప్లాన్ వ్యాలిడిటీ 365 రోజులు ఉండగా, కంపెనీ ఇప్పుడు అదనంగా 15 రోజుల వ్యాలిడిటీని అందిస్తోంది. దీంతో మొత్తం వ్యాలిడిటీ 380 రోజులకు చేరుకుంది. ధర, వ్యాలిడిటీ వ్యవధి ఆధారంగా, ఈ ప్లాన్ రోజువారీ ఖర్చు రూ. 6.31 అవుతుంది.ఇప్పుడు మీకు 30+దీ అదనపు డేటా లభిస్తుంది:ఈ ప్లాన్ వ్యాలిడిటీ వ్యవధిని పొడిగించడంతో పాటు, అందించే డేటా పరిమాణాన్ని కూడా పెంచారు. ఈ ప్లాన్ కింద వినియోగదారులకు రోజుకు 2+దీ డేటా లభిస్తుంది. అంటే మొత్తం 380 రోజుల వ్యాలిడిటీతో, వినియోగదారులు ఈ కాలంలో మొత్తం 760+దీ డేటాను పొందుతారు. ఇది గత 365 రోజుల 730+దీ పరిమితి కంటే అదనంగా 30+దీ డేటా.ఈ ప్లాన్ తన వినియోగదారులకు అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత కాలింగ్‌ను అందిస్తుంది. దీనివల్ల వారు ఏ నెట్‌వర్క్‌లోనైనా తమకు కావలసినంత సేపు మాట్లాడుకోవచ్చు. ఇందులో రోజుకు 100 ూమీలు కూడా ఉంటాయి. అంటే 380 రోజుల వ్యాలిడిటీతో, వినియోగదారులు మొత్తం 38,000 ూమీలను పంపవచ్చు. ఇది పరిమిత కాల ఆఫర్ అని దీూచీూ తన శ (ట్విట్టర్) పోస్ట్‌లో ప్రకటించింది. ఈ ఆఫర్ అక్టోబర్ 1 నుండి అక్టోబర్ 15 వరకు చెల్లుబాటులో ఉంటుంది. అంటే, అదనపు వ్యాలిడిటీ పీరియడ్ పొందడానికి మీరు అక్టోబర్ 15 లోపు రీఛార్జ్ చేసుకోవాలి. ఈ తేదీ తర్వాత ప్లాన్ దాని సాధారణ 365 రోజుల వ్యాలిడిటీ పీరియడ్‌కు తిరిగి మారిపోతుంది. మీరు అదనపు వ్యాలిడిటీ పీరియడ్‌ను పాత ధరకే పొందాలనుకుంటే వెంటనే ఈ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోండి.

వినియోగదారులు ఈ ప్లాన్‌ల వివరాలను తమ సమీపంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్ వెబ్‌సైట్ లేదా బీఎస్ఎన్ఎల్ సెల్ఫ్-కేర్ యాప్ నుండి పొందవచ్చు. 1800-180-1503 నంబర్‌కు కాల్ చేయడం ద్వారా కూడా వినియోగదారులు ఈ ఆఫర్ గురించి సమాచారాన్ని పొందవచ్చని కంపెనీ తెలిపింది.

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

థియేటర్లలో దుమ్ము రేపుతున్న చిన్న సినిమా



థియేటర్లలో దుమ్మురేపుతున్న చిన్న సినిమా.. లక్కీ ఛాన్స్ మిస్ చేసుకున్న కాంతార బ్యూటీ..కన్నడ సినీ వర్గాల్లో ఇప్పుడు ఒక చిన్న సినిమా సృష్టిస్తున్న కలెక్షన్ల సునామీ హాట్ టాపిక్‌గా మారింది. ఎలాంటి భారీ అంచనాలు లేకుండా బాక్సాఫీస్ వద్ద విడుదలైన 'ప్రేమద ఊరలి' (తెలుగులో 'ప్రేమనే ఊరిలో') చిత్రం కలెక్షన్ల పరంగా దూసుకుపోతోంది. విడుదలైన కేవలం 10 రోజుల్లోనే రూ. 16 కోట్ల వసూళ్లను సాధించి కన్నడ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. ఇటు తెలుగులోనూ ఈ చిత్రం మంచి వసూళ్లతో దూసుకుపోతుంది. ఈ సినిమా ఘన విజయం సాధించిన వేళ, దర్శకుడు మనోజ్ కుమార్ ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. 'సప్త సాగరదాచే ఎల్లో' చిత్రంతో సౌత్ ఇండియా వ్యాప్తంగా విశేష గుర్తింపు తెచ్చుకున్న కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్‌ను ఈ సినిమాలో నటింపజేయాలని అనుకున్నారట. దర్శకుడు మనోజ్ కుమార్, రుక్మిణి అభినయానికి పెద్ద అభిమాని కావడంతో ఈ చిత్రంలోని ఒక కీలక పాత్ర కోసం ఆమెను సంప్రదించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆ సమయంలో రుక్మిణి వసంత్ వరుస సినిమాలతో బిజీగా ఉండటం, డేట్లు సర్దుబాటు కాకపోవడం వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి ఆమె తప్పుకోవాల్సి వచ్చింది. తక్కువ బడ్జెట్ సినిమా కావడంతో కాల్ షీట్ల సమస్యలను అధిగమించలేకపోయామని మేకర్స్ తెలిపారు.రుక్మిణి వసంత్ సినిమాలో నటించలేకపోయి నప్పటికీ, ఆమె ప్రభావం మాత్రం ఈ చిత్రంపై బలంగా పడింది. 'రుక్మిణి వసంత' అనే పేరు దర్శకుడికి బాగా నచ్చడంతో, కథలోని ఇద్దరు కథానాయికల పాత్రలకు 'రుక్మిణి', 'వసంత' అని నామకరణం చేశారు. అంతేకాకుండా, ఈ చిత్రానికి మొదట అనుకున్న టైటిల్ కూడా 'రుక్మిణి వసంత' కావడ విశేషం. ఆ తర్వాత ఈ టైటిల్‌ను 'ప్రేమద ఊరలి'గా మార్చారు.

ఇదెక్కడి సినిమా రా బాబూ.. ఓటీటీని షేక్ చేస్తున్న మూవీ.

ఓటీటీ



ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులోకి వచ్చాక ప్రేక్షకుల కంటెంట్ అభిరుచి పూర్తిగా మారిపోయింది. థియేటర్లలో చూడలేని సస్పెన్స్, థ్రిల్లర్, రొమాంటిక్ డ్రామాలను డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో చూసేందుకు యూత్ బాగా ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలోనే బోల్డ్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కిన 'పాంచాలి' మూవీ నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీకి నెట్టింట తెగ రెస్పాన్స్ వస్తుంది.ఆధునిక సమాజంలోని ఓ విచిత్ర సాంప్రదాయాన్ని జోడించి ఈ కథను రూపొందించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అన్నదమ్ములు భూమి (అనుప్రియ గోయెంకా) అనే ఒకే మహిళను వివాహం చేసుకుంటారు. అయితే నగరంలో చదువుకుని ఆధునిక ఆలోచనలు ఉన్న ఐదో తమ్ముడు మాత్రం ఈ పురాతన సాంప్రదాయాన్ని పాటించడానికి తీవ్రంగా తిరస్కరిస్తాడు. ఆ ఐదో తమ్ముడిని కూడా తన వలలో వేసుకుని ఐదో భర్తగా మార్చుకోవడానికి ఆ మహిళ ఎలాంటి ప్రయత్నాలు చేసింది? ఆ కుటుంబం వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటి? అనే ఆసక్తికరమైన మలుపులతో ఈ కథ సాగుతుంది.ఆధునిక సమాజంలోని ఓ విచిత్ర సాంప్రదాయాన్ని జోడించి ఈ కథను రూపొందించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అన్నదమ్ములు భూమి (అనుప్రియ గోయెంకా) అనే ఒకే మహిళను వివాహం చేసుకుంటారు. అయితే నగరంలో చదువుకుని ఆధునిక ఆలోచనలు ఉన్న ఐదో తమ్ముడు మాత్రం ఈ పురాతన సాంప్రదాయాన్ని పాటించడానికి తీవ్రంగా తిరస్కరిస్తాడు. ఆ ఐదో తమ్ముడిని కూడా తన వలలో వేసుకుని ఐదో భర్తగా మార్చుకోవడానికి ఆ మహిళ ఎలాంటి ప్రయత్నాలు చేసింది? ఆ కుటుంబం వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటి? అనే ఆసక్తికరమైన మలుపులతో ఈ కథ సాగుతుంది.ఇందులో బాలీవుడ్ నటి అనుప్రియ గోయెంకా తో పాటు ఆమన్ వర్మ, అవినాష్ ముఖర్జీ కీలక పాత్రల్లో నటించారు. కథలోని బోల్డ్ సీన్స్, ఉత్కంఠ రేకెత్తించే ట్విస్టులు ప్రేక్షక లోకాన్ని ఆకట్టుకుంటున్నాయి. సుమారు 1 గంట 40 నిమిషాల రన్ టైమ్ ఉన్న ఈ చిత్రాన్ని ఫ్యామిలీతో కలిసి కాకుండా ఒంటరిగా చూడటమే శ్రేయస్కరమని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.ఇందులో బాలీవుడ్ నటి అనుప్రియ గోయెంకా తో పాటు ఆమన్ వర్మ, అవినాష్ ముఖర్జీ కీలక పాత్రల్లో నటించారు. కథలోని బోల్డ్ సీన్స్, ఉత్కంఠ రేకెత్తించే ట్విస్టులు ప్రేక్షక లోకాన్ని ఆకట్టుకుంటున్నాయి. సుమారు 1 గంట 40 నిమిషాల రన్ టైమ్ ఉన్న ఈ చిత్రాన్ని ఫ్యామిలీతో కలిసి కాకుండా ఒంటరిగా చూడటమే శ్రేయస్కరమని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

ఆ హీరో అంటే నాకు పిచ్చి.



టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. తెలుగు, తమిళ చిత్రాల్లో ఎన్నో విజయవంతమైన సినిమాల్లో నటించిన ఆమె.. తన అందం, అభినయంతో భారీగా అభిమానులను సంపాదించుకున్నారు. ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితానికీ సమయం కేటాయిస్తున్న కాజల్.. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ సందర్భంగా సౌత్ సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లను గ్లామర్ పరంగా చూపించే విధానంపై కాజల్ స్పందించారు. ముఖ్యంగా కథతో సంబంధం లేకుండా హీరోయిన్ల నడుమును చూపించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారనే అభిప్రాయంపై ఆమెను ప్రశ్నించగా.. గతంలో ఇలాంటి అపోహలు ఉండి ఉండొచ్చు కానీ ఇప్పుడు పరిస్థితులు క్రమంగా మారుతున్నాయని కాజల్ పేర్కొంది. ప్రేక్షకుల అభిరుచులతో పాటు ఇండస్ట్రీలో కూడా చాలా మార్పులు వచ్చాయని కాజల్ అంది. ఈ సందర్భంగా సౌత్ సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లను గ్లామర్ పరంగా చూపించే విధానంపై కాజల్ స్పందించారు. ముఖ్యంగా కథతో సంబంధం లేకుండా హీరోయిన్ల నడుమును చూపించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారనే అభిప్రాయంపై ఆమెను ప్రశ్నించగా.. గతంలో ఇలాంటి అపోహలు ఉండి ఉండొచ్చు కానీ ఇప్పుడు పరిస్థితులు క్రమంగా మారుతున్నాయని కాజల్ పేర్కొంది. ప్రేక్షకుల అభిరుచులతో పాటు ఇండస్ట్రీలో కూడా చాలా మార్పులు వచ్చాయని కాజల్ అంది. ప్రస్తుతం సినిమాల్లో మహిళా పాత్రలకు, కథలో వారి ప్రాధాన్యానికి కూడా ఎక్కువ స్థానం లభిస్తోందనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఇక ఇదే ఇంటర్వ్యూలో కాజల్‌కు ఎదురైన మరో ఆసక్తికరమైన ప్రశ్న ఆమె ఫేవరెట్ హీరో గురించి. మీకు ఇష్టమైన హీరో ఎవరు.? అని అడగ్గా.. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ పేరు చెప్పింది ఈ అందాల తార. చిన్నప్పటి నుంచే సల్మాన్ ఖాన్ అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయనే తన క్రష్ అని కాజల్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సినిమాల్లో మహిళా పాత్రలకు, కథలో వారి ప్రాధాన్యానికి కూడా ఎక్కువ స్థానం లభిస్తోందనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఇక ఇదే ఇంటర్వ్యూలో కాజల్‌కు ఎదురైన మరో ఆసక్తికరమైన ప్రశ్న ఆమె ఫేవరెట్ హీరో గురించి. మీకు



టాలీవుడ్ రౌడీ బాయ్, హీరో విజయ్ దేవరకొండ నటిస్తోన్న లేటెస్ట్ సినిమా 'రణబాలి'. గతంలో విజయ్ తో కలిసి ట్యాక్సీవాలా వంటి సూపర్ హిట్ సినిమాను తెరకెక్కించిన డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా చేస్తోంది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ దసరా కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో రణబాలి సినిమా ప్రమోషన్లలో విస్తృతంగా పాల్గొంటున్నారు విజయ్- రష్మిక. వరుసగా ఇంటర్వ్యూలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండకు తన స్మార్ట్‌ఫోన్ గురించి ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది.

ఈఎంఐల్లో ఐఫోన్ కొంటున్నారా? అయితే ఒక్కసారి హీరో విజయ్ మాటలు

టీమిండియా క్రికెటర్ విరాట్ కోహ్లీ వంటి స్టార్ సెలబ్రిటీలు కూడా కొత్త మోడళ్లు వచ్చినా పాత ఐ ఫోన్లనే ఉపయోగిస్తున్న విషయాన్ని యాంకర్ ప్రస్తావించారు. ' మీరు కూడా మంచి సంపాదన ఉన్న నటుడే కదా.. మరి కొత్త ఐఫోన్ ఎందుకు కొనలేదు' అని విజయ్‌ని ప్రశ్నించారు. దీనికి విజయ్ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ' ప్రస్తుతం నా దగ్గర ఉన్న ఫోన్ బాగానే పని చేస్తోంది. అది ఇప్పుడు నా అవసరాలను తీర్చుతున్నప్పుడు కొత్త ఫోన్ కొనాల్సిన అవసరం ఏముంది. అయినా పెద్ద హీరోలు, ప్రముఖులకు పలు సంస్థలు ఫోన్లు, గ్యాడ్జెట్లు, ఇతర ఖరీదైన వస్తువులను బహుమతులుగా ఇస్తుంటాయి. అందుకే సెలబ్రిటీలు ఉపయోగించే ప్రతి వస్తువును వారు సొంత డబ్బుచూపించుకోవడం కోసం అనవసరమైన వస్తువులు కొనుగోలు చేయకూడదు' అని సందేశమిచ్చాడు విజయ్. ప్రస్తుతం ఈ టాలీవుడ్ హీరో కామెంట్స్ తో కొనుగోలు చేస్తారని భావించకూడదు' అని విజయ్ చెప్పుకొచ్చారుఇక ఐఫోన్ లాంటి ఖరీదైన వాటిని కొనుగోలు చేసి దాన్ని సోషల్ మీడియాలో చూపించుకోవాలనే ఆలోచనలపై కూడా విజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఇంటి ఖర్చులను కూడా సరిగా నిర్వహించలేని పరిస్థితుల్లో కేవలం స్టేటస్ సింబల్ కోసం అప్పు చేసి ఖరీదైన ఫోన్ కొనడం సరైన నిర్ణయం కాదు. నిజంగా అవసరమైతేనే డబ్బు ఖర్చు చేయవచ్చు. కానీ కేవలం ఇతరులకు చూపించుకోవడం కోసం అనవసరమైన వస్తువులు కొనుగోలు చేయకూడదు' అని సందేశమిచ్చాడు విజయ్. ప్రస్తుతం ఈ టాలీవుడ్ హీరో కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. 'ఖరీదైన ఫోన్ల కోనుగోలు విషయంలో విజయ్ ఆలోచన కరెక్టే' అని నెటిజన్లు విజయ్ కు మద్దతుగా నిలుస్తున్నారు.

: ఓటీటీలోకి వచ్చేస్తోన్న ఆనంద్, వైష్ణవి చైతన్య సూపర్ హిట్ మూవీ.



'బేబీ' వంటి మైండ్ బ్లోయింగ్ హిట్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన మూవీ 'ఎపిక్ -- ఫస్ట్ సెమిస్టర్' (జుజూఅఎ -- ఖీఅతీర్ ూవఎవర్‌వతీ). సిరివెన్నెల ఎంటర్‌టైన్‌మెంట్స్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ రొమాంటిక్ డ్రామాకు ఆదిత్య హాసన్ దర్శకత్వం వహించారు. ఇటీవల థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ఇప్పుడు డిజిటల్ ప్రిమియర్‌కు సిద్ధమైంది. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. అక్టోబర్ 9, 2026 నుంచి ఈ చిత్రాన్ని డిజిటల్ స్ట్రీమింగ్‌కు తీసుకువస్తున్నట్లు నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ, కన్నడ , మలయాళ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా అందుబాటులోకి రానుంది.కథ విషయానికి వస్తే.. మిడిల్ క్లాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లిన ఒక కుర్రాడు.. అక్కడ ఎదుర్కొన్న అనుభవాలు, లవ్ అండ్ ఐడెంటిటీ క్రైసిస్, ఫస్ట్ సెమిసమలయాళ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా అందుబాటులోకి రానుంది.కథ విషయానికి వస్తే.. మిడిల్ క్లాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఉన్నత చదువుల కోసంర్ట్ లైఫ్ చుట్టూ ఈ కథ సాగుతుంది. ఈ చిత్రంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్యలతో పాటు సీనియర్ నటుడు శివాజీ, వాసుకి, కళ్యాణ్ శంకర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు.మొదటి భాగంలో వచ్చే విలేజ్ , అబ్రాడ్ కామెడీ సీన్లు, ఆనంద్-వైష్ణవిల మధ్య కెమిస్ట్రీ, హేషమ్ అబ్దుల్ వహాబ్ అందించిన సంగీతం (ముఖ్యంగా "సంచారమే" పాట) , తండ్రి-కొడుకుల మధ్య వచ్చే ఎమోషన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

లికానిక్ లుక్‌లో రష్మిక మందన్నా..



భారతీయ కర్నాటక సంగీత రంగంలో చెరగని ముద్ర వేసిన గానకోకిల, భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి. ప్రస్తుతం ఆమె బయోపిక్ వెండితెరపైకి తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు మేకర్స్. ఈ చిత్రంలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ఎంఎస్ సుబ్బలక్ష్మి పాత్రలో కనిపించనుంది. 'ఎంఎస్ -- ఎ లెగసీ ఆన్ స్క్రీన్' చిత్ర ప్రారంభోత్సవంలో రష్మిక రెండు విభిన్నమైన సాంప్రదాయ చీరల రూపాల ద్వారా, తెరపై తాను పోషించబోయే ఎంఎస్ సుబ్బలక్ష్మి గారికి నివాళులర్పించారు. అన్నింటికన్నా ఆకట్టుకున్న ముఖ్యమైన విషయం ఏంటంటే.. సుబ్బలక్ష్మి గారికీ, ఫ్యాషన్ ప్రపంచానికీ ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఆమె వేసుకునే ప్రత్యేకమైన రాయల్ బ్లూ కాంచీపురం పట్టు చీర ఎంతగా ప్రసిద్ధి చెందిందంటే.. ఆ రంగుకు ఫ్యాషన్ జగత్తులో ఏకంగా 'మీ బ్లూ' అని పేరు పడిపోయింది. భారతదేశంలో ఒక వ్యక్తి పేరిట ఒక రంగు ప్రసిద్ధి చెందడం బహుశా ఎం.ఎస్. అమ్మ విషయంలోనే జరిగింది. తాజాగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నా అదే ట్రెడిషనల్ 'మీ బ్లూ' కాంతులతో మెరిసిపోతూ ఎం.ఎస్. సుబ్బులక్ష్మి గారికి ఘనంగా నివాళు లర్పించింది.భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి గారి బయోపిక్ ప్రాజెక్ట్ (మీ --ూూ ూవస్త్రుఎఎ శీఅ ూఎతీవవఅ) సంబంధిత కార్యక్రమంలో పాల్గొన్న రష్మిక మందన్నా, ప్రసిద్ధ కచేరీలలో ఎం.ఎస్. అమ్మ ధరించే సంప్రదాయ 'మీ బ్లూ' కాంచీపురం సిల్క్ చీరను ధరించి అందరి దృష్టినీ ఆకర్షించింది.